# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

కాకినాడ | సంపుటి:01 | సంచిక:27 | శనివారం | ఫిబ్రవరి 01, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana






లోపలి పేజీలో

వైభవంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు

## త్వరలోనే మూడో అతిపెద్ద
# ఆర్థిక వ్యవస్థగా భారత్



- -బడ్జెట్ లో మహిళలు, యువతకు ప్రాధాన్యం
- -కుంభమేళాలో తొక్కిసలాట బాధాకరం
- -వన్ నేషన్, వన్ ఎలక్షన్ దిశగా అడుగులు
- -పోలవరం నిర్మాణానికి 12 వేల కోట్లు కేటాయింపు
- -దేశాన్ని గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్గా మార్చాలనేది ప్రభుత్వ లక్ష్యం
- -ఉభయసభలనుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తున్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని అన్నారు. ముందుగా కుంభమేళాలో తొక్కిసలాటలో మరణించిన భక్తులకు నివాళులు అర్పించారు. ఒకేదేశం- ఒకేఎన్నిక పై దృష్టి సారించామని అన్నారు. 2లో

## ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్.. ఉభయసభలు నేటికి వాయిదా



న్యూఢిల్లీ : ఆర్థిక సర్వే 2024-25ను శుక్రవారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రవేశ పెట్టారు. అనంతరం ఉభయసభలు మరుసటి రోజుకి వాయిదా పడ్డాయి. ఫిబ్రవరి 1 (శనివారం ) బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఆర్థిక మంత్రి వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26 కోసం బడ్జెట్ సమర్పణకు ఒక రోజు ముందు, ఆర్థిక వ్యవస్థ బడ్జెట్ సంప్రదింపుల ప్రతిని ప్రవేశపెట్టారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభంలో ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు.



## రాష్ట్రపతి ప్రసంగం.. వికసిత్ భారత్ లక్ష్యం : ప్రధాని మోడీ

2లో

## పేద, మధ్య తరగతి ప్రజలపై లక్ష్మీదేవి కరుణ చూపాలి: మోదీ



## రాష్ట్రపతి ప్రసంగం పేలవంగా ఉంది : సోనియాగాంధీ

2లో

## నా జీవితంలో ఇవి ఉద్విగ్న భరిత క్షణాలు..

యూనిఫాం ఇకపై ఉండదంటేనే బాధగా ఉంది: మాజీ డీజీపీ ద్వారకా తిరుమల రావు



2లో



## నేను కొడితే మామూలుగా ఉండదు.. వాళ్ల మెడలు వంచుతా : కేసీఆర్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

నేను కొడితే మామూలుగా ఉండదు. తెలంగాణ శక్తి ఏందో కాంగ్రెస్ వాళ్లకు చూపించి మెడలు వంచుతా ” అని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సుదీర్ఘ కాలం తర్వాత కేసీఆర్ మౌనం వీడారు. 'నేను కొడితే మాములుగా ఉండదు' అంటూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ధ్వజమెత్తారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో జహీరాబాద్ బీఆర్ఎస్ కార్యకర్తలతో కేసీఆర్ శుక్రవారం సమావేశమయ్యారు. కేసీఆర్ మళ్ళీ సీఎం కావాలని ఆకాంక్షిస్తూ ... బీఆర్ఎస్ కార్యకర్తలు ఈ నెల 27న జహీరాబాద్ నుంచి పాదయాత్రగా బయలుదేరి నేడు ఎర్రవల్లికి చేరుకున్నారు. మిగతా 2లో

## శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దీవెనలతో
# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి



- -రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నా
- -ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- -పెనుగొండ శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు
- -అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పణ అనంతరం గురుపీఠం నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాభూమిప్రతినిధి,పెనుగొండ

పెనుగొండ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ ఆలయానికి 2,600 ఏళ్ల చరిత్ర ఉందని, అమ్మవారిని వేడుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకమన్నారు. పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని సీఎం చంద్రబాబు శుక్రవారం దర్శించుకున్నారు. ఆత్మార్పణ దినం సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయానికి వచ్చిన ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... స్త్రీల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన కలియుగ పార్వతీదేవిగా అమ్మవారిని భక్తులు కొలుస్తారు. అహింస, ఆత్మ త్యాగం, శాంతి, ధర్మ నిరతికి ప్రతిరూపం అమ్మవారు. మిగతా 2లో

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించాలి: ఎన్డీఏ మంత్రులు, ముఖ్య నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



2లో



## రథసప్తమినాడు పకడ్బందీ ఏర్పాట్లు -టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

ప్రజాభూమిప్రతినిధి,తిరుమల : తిరుపతిలో జనవరి 8న జరిగిన దురదృష్ట ఘటనను దృష్టిలో పెట్టుకొని...రథసప్తమి నాడు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ప్రకటించారు. శుక్రవారం తిరుమలలో టీటీడీ పాలకమండలి సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ ... రథసప్తమి కి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏడు వాహనాలపై రథసప్తమి నాడు స్వామివారు భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. 2 నుండి 3 లక్షల మంది భక్తులు ఆరోజు తిరుమలకు వస్తారని అంచనా వేశారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని రథసప్తమి నాడు అన్ని ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు లేఖలపై విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నామని ప్రకటించారు. ఫిబ్రవరి 3 నుండి 5వ తేదీ వరకు తిరుపతిలో ఎస్ఎస్‌డి టోకన్లు జారీ నిలిపివేస్తున్నామన్నారు. 1250 మంది పోలీసులు, 1000 మంది రథసప్తమి కి భద్రత కల్పిస్తున్నామన్నారు. భక్తుల మధ్య తోపులాట్లకు తావులేకుండా ఆక్టోపస్, ఎన్.డి.ఆర్.ఎఫ్, ఏపిఎస్పీ, అగ్నిమాపక దళాలు పనిచేస్తారని తెలిపారు. వాహనసేవలను తిలకించేందుకు గ్యాలరీల్లో వేచిఉండే భక్తులకు నిర్విరామంగా అన్నపానీయాలు పంపిణీ చేస్తామన్నారు. మిగతా 2లో

## సీఐ శ్రీను కుమార్తె వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే వసంత

ప్రజాభూమి ప్రతినిధి జి.కొండూరు
గతంలో మైలవరం,ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా విధులు నిర్వర్తించిన పలివెల శ్రీను కుమార్తె వివాహ వేడుకలలో మైలవరం శాసనస



భ్యులు వసంత కృష్ణప్రసాదు పాల్గొన్నారు. హనుమాన్ జంక్షన్ లో ఎస్వీ కన్వెన్షన్ హాల్లో నవిత , రాహుల్ వివాహ వేడుకలు శుక్రవారం జరిగాయి.ఈ వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించడంతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. దేశాన్ని గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్గా మార్చాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. ఈ దార్శనికతలో కీలకమైన భాగం ఇండియా ఏఐ మిషన్ అని.. ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధస్సు రంగంలో భారతదేశం పాత్రను పెంచడం లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్రపతి తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ జీవనాడిగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే కేంద్రం నిబద్ధతను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పునరుద్ఘాటించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించడంతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. దేశాన్ని గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్గా మార్చాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. ఈ దార్శనికతలో కీలకమైన భాగం ఇండియా ఏఐ మిషన్ అని.. ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధస్సు రంగంలో భారతదేశం పాత్రను పెంచడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. సైన్స్, స్టార్టప్‌ల నుంచి అంతరిక్ష పరిశోధన వరకు వివిధ రంగాలలో భారతీయ యువత చేసిన అద్భుతమైన సహకారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రస్తావించారు.ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణంలో ఉన్న పోలవరం ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే కేంద్రం నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం ఇప్పటికే రూ.12,000 కోట్లు కేటాయించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు.ఇంకా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన ప్రసంగంలో.. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత తరాన్ని మాత్రమే కాకుండా భవిష్యత్తు తరాలను కూడా దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. దేశాన్ని హరిత భవిష్యత్తు, హరిత ఉద్యోగాల వైపు నడిపిస్తున్నామని చెప్పారు. 2030 నాటికి 500 GW శిలాజేతర ఇంధన శక్తి సామర్థ్యం లక్ష్యాన్ని సాధించడానికి గత ఆరు నెలల్లో అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోబడ్డాయని తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలి యోజన కింద, 75,000 కోట్ల రూపాయల వ్యయంతో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు, 7.5 లక్షలకు పైగా ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లను ఏర్పాటు చేశారని.. ఇది అనేక ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుందని చెప్పారు. నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ 8 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడిని కలిగి ఉంటుందని.. 6 లక్షలకు పైగా ఉద్యోగాలను సృష్టిస్తుందని తెలిపారు.టెక్ రంగంలో మహిళల సాధికారత లక్ష్యంగా తీసుకొచ్చిన కార్యక్రమాలను కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రస్తావించారు. డ్రోన్ టెక్నాలజీలో మహిళలకు శిక్షణ ఇచ్చే 'డ్రోన్ దీదీ' పథకం గురించి ఆమె మాట్లాడారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు.భారతదేశం 140 కోట్ల మంది జనాభా కలిగిన దేశమని.. విభిన్న రాష్ట్రాలు, విభిన్న ప్రాంతాలు, విభిన్న భాషలు ఉన్నాయని.. అయినప్పటికీ ఒకే దేశంగా, మనకు ఒకే గుర్తింపు ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. ''మనకు ఒకే ఒక సంకల్పం, ఒకే లక్ష్యం - 'విక్షిత్ భారత్'!.. రాబోయే సంవత్సరాల్లో భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి మనమందరం దృఢంగా కట్టుబడి ఉన్నాము'' అని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

# శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

దేశవ్యాప్తంగా ఆర్య వైశ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలు అమ్మవారిని కొలుస్తారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దేవుని వరం వాసవీ మాత దర్శనం భగవంతుని ఆశీస్సులతో పెనుగొండ పాలకులైన కుసుమ శ్రేష్టి, కుసుమాంబ దంపతులకు శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి జన్మించింది. గుణవంతురాలైన వాసవిమాత సమాజం పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరించేవారు. రాజమహేంద్రవరాన్ని పాలించిన విష్ణువర్ధనుడు అనే రాజు వాసవీ అమ్మవారిని పెళ్లిచేసుకోవాలని భావించి ఆమె తల్లిదండ్రులను సంప్రదించారు. అమ్మవారు సహా 102 మంది గోత్రికులు ఈ పెళ్లికి నిరాకరించారు. ఆగ్రహించిన విష్ణువర్ధనుడు దుర్భాషలాడాడు. తన వల్ల హింస జరగకూడదని, శాంతిని కాపాడాలనే సదుద్దేశంతో అమ్మవారు సహా 102 మంది గోత్రికులు ఆత్మార్పణ చేశారు. అనంతరం, మహిషాసుర మర్ధిని ఆలయంలో అమ్మవారి రూపంలో వాసవి దేవి దర్శనమిచ్చారు. అప్పటి నుంచి ఆర్యవైశ్యులు అమ్మను దేవతగా కొలుస్తున్నారు. దేశవ్యాప్తంగా వాసవిమాతకు ఆలయాలు ఉన్నాయి. ఆలయంలో 90 అడుగుల అమ్మవారి విగ్రహం ప్రతిష్టించారు.

ఏడు అంతస్తుల గాలిగోపురం కట్టారు. ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందు కొచ్చిన దాతలను నేను మనస్పూర్తిగా అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో అందిరికీ మంచి జరగాలివైశ్యులు నీతి, నిజాయితీలతో వ్యాపారం చేస్తారు. సంపాదించిన డబ్బులో కొంత ప్రజాసేవకు వినియోగిస్తారు. ఒకప్పుడు చిరు వ్యాపారాలకే పరిమితమైన వైశ్యులు ఇప్పుడు పెద్ద వ్యాపారాలు చేస్తున్నారు. అమ్మవారి ఆశీస్సులతో అందరికీ మంచి జరుగుతుంది. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభిం చాము. 161 ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాము. ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలన్నదే నా ధ్యేయం. స్వర్ణాంధ్ర విజన్ -2047 లక్ష్య సాధనలో ఆర్య వైశ్యులు కూడా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించాలి -ఎన్డీఏ మంత్రులు, ముఖ్య నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

'ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు ఏపక్షంగా జరగాలి. ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుంది. ప్రజల్లో మరింత ఆదరణ పెరుగుతుంది. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలి'సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. మూడు పార్టీల నేతలు సార్వత్రిక ఎన్నికలకు ముందు సమన్వయంతో పని చేసినట్లుగానే ఇప్పుడూ అదేవిధంగా పని చేయాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.

జరిగే ప్రతి ఎన్నికల్లో గెలిచేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కూటమి అభ్యర్థులుగా బలపరిచాం. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ వస్తుంది. 27న ఎన్నికలు, కౌంటింగ్ మార్చి 3న జరుగుతాయి. ప్రతి గ్యాడ్యుయేట్‌ను కలిసి భారీ మెజారిటీ సాధించాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.ఎన్డీఏ ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సీఎం చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ప్రతీ గ్రాడ్యుయేట్‌ను కలిసి భారీ మెజారిటీ సాధించాలి. చదువుకున్న వాళ్లంతా కూటమితోనే ఉన్నారు. ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉండొద్దు. ఎన్డీఏ పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పనిచేయాలి. క్లస్టర్, యూనిట్, బూత్, ఇన్‌చార్జిలతోపాటు జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముందుకు వెళ్లాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కూటమి అభ్యర్థులుగా బలపరిచాం. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ వస్తుంది. 27న ఎన్నికలు, కౌంటింగ్ మార్చి 3న జరుగుతాయి. ప్రతి గ్యాడ్యుయేట్‌ను కలిసి భారీ మెజారిటీ సాధించాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకపక్షంగా జరగాలి

'ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు ఏపక్షంగా జరగాలి. ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుంది. ప్రజల్లో మరింత ఆదరణ పెరుగుతుంది. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలి'సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 'కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. ప్రభుత్వం ఏర్పాటైన 7 నెలల్లో ఇబ్బందులు అధిగమించి సుపరిపాలన వైపు అడుగులు వేస్తున్నాం. ప్రజలకు ఇబ్బంది లేని పాలన సాగిస్తున్నాం. రాత్రికి రాత్రి అన్నీ జరిగిపోతాయని మనం చెప్పడం లేదు. గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నాం. కేంద్ర ప్రభుత్వ సాయంతో విశాఖ స్టీల్ ప్లాంట్, రాజధాని అమరావతికి ఆర్థిక సాయం, పోలవరానికి నిధులు, రైల్వే జోన్‌తో పాటు ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం. జాబ్ ఫస్ట్ విధానంతో నూతన ఇండస్ట్రియల్ పాలసీలు తీసుకొచ్చాం'అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి

'కూటమి ప్రభుత్వం వచ్చాక దాదాపు రూ. 7 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. ఈ పెట్టుబడుల ద్వారా 4,10,125 ఉద్యోగాలు మన యువతకు వస్తాయి. త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నాం. ఇవన్నీ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉంది. మూడు పార్టీల నేతలు సార్వత్రిక ఎన్నికలకు ముందు సమన్వయంతో పని చేసినట్లుగానే ఇప్పుడూ అదేవిధంగా పని చేయాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. జరిగే ప్రతి ఎన్నికల్లో గెలిచేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కూటమికి యూటీఎఫ్ మినహా మిగతా ఉపాధ్యాయ సంఘాల మద్దతు ఉందని ఈ సందర్భంగా అభ్యర్థులు తెలియజేశారు.

# రాష్ట్రపతి ప్రసంగం.. వికసిత్ భారత్ లక్ష్యం : ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : పార్లమెంటులో ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగం.. వికసిత్ భారత్ లక్ష్యాన్ని నిర్దేశిస్తుందని ప్రధాని మోడీ అన్నారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'యువత అభివృద్ధి చెందడానికి విస్తృత అవకాశాల్ని భారత్ కల్పిస్తోంది. ఐక్యత, దృఢ సంకల్పంతో మేము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి రోడ్‌మ్యాప్‌లను కూడా రాష్ట్రపతి ప్రసంగంలో ప్రస్తావించారు. ఈరోజు ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగం వికసిత్ భారత్‌ను నిర్మించేందుకు మార్గాన్ని నిర్దేశిస్తోంది. అన్ని రంగాల అభివృద్ధి చెందాలనే విషయాన్ని, దాని ప్రాముఖ్యతను ముర్ము నొక్కి చెప్పారు' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## పేద, మధ్య తరగతి ప్రజలపై లక్ష్మీదేవి కరుణ చూపాలి

న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నసమయంలో పార్లమెంట్ కు చేరుకున్న మోదీ... పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. బడ్జెట్ సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చ జరగాలని ఈ సందర్భంగా ప్రధాని అన్నారు. దేశంలోని పేద, మధ్య తరగతి ప్రజలపై లక్ష్మీదేవి కరుణ చూపాలని ఆకాంక్షించారు. బడ్జెట్ సమావేశాల్లో అర్థవంతమైన చర్చకు ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే బిల్లులకు విపక్షాలు మద్దతు తెలపాలని కోరుతున్నానని చెప్పారు. వికసిత్ భారత్ కు ఈ బడ్జెట్ ఊతమిస్తుందని అన్నారు.'పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని నేను భావిస్తున్నాను. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారు. పార్లమెంటులో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశిస్తున్నాను. ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుంది. ఇన్నేవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు' మోడీ చెప్పారు. కొత్త విధానాలైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. ఈ సమావేశాల్లో కీలక బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు మోడీ తెలిప్పారు. ఇప్పుడు జరిగే పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిపేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని మోడీ విజ్ఞప్తి చేశారు.రీఫామ్, పర్ఫామ్, ట్రాన్స్ఫామ్ లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని మోదీ తెలిపారు. ఇన్నొవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్ మెంట్ లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. కొత్త విధానాలతో ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. అంతర్జాతీయంగా మన దేశ పరపతి పెరుగుతోందని చెప్పారు. 2047 కల్లా మన దేశం వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటుందని అన్నారు.

# నా జీవితంలో ఇవి ఉద్విగ్న భరిత క్షణాలు..

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తన జీవితంలో ఇవి ఉద్విగ్నభరిత క్షణాలు అని మాజీ డీజీపీ ద్వారకా తిరుమల రావు అన్నారు. ఇకపై యూనిఫామ్ ఉండదంటేనే భావోద్వేగంగా ఉందని అభిప్రాయపడ్డారు. సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లను ఎదుర్కొన్నట్లు తెలిపారు. సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారామని తెలిపారు. విపత్తుల సమయంలో పోలీసులు సాహసోపేతంగా పని చేశారని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ సహకారం వల్లే పోలీసు వ్యవస్థను బలోపేతం చేశానని చెప్పుకొచ్చారు. గంజాయి, చిన్నారులపై నేరాలు, సైబర్ క్రైమ్ విషయంలో చర్యలు చేపట్టామని మాజీ డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. 'సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారాం. సైబర్ క్రైమ్, గంజాయి, చిన్నారులపై నేరాల విషయంలో చర్యలు చేపట్టాం. విపత్తుల సమయంలో ఏపీ పోలీసులు సాహసోపేతంగా పనిచేశారు క్రమశిక్షణ, నిజాయతీ, సంకల్పం కలిగి ఉంటే మంచి ఫలితాలు వస్తాయి'అని మాజీ డీజీపీ ద్వారకా తిరుమల రావు అన్నారు.ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ద్వారకా తిరుమల రావు ప్రసం(గించారు. ఈ సందర్భంగా ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. నా ఒంటిపై ఇక యూనిఫామ్ ఉండదంటేనే బాధగా ఉంది అని అన్నారు. 'ఇన్నాళ్లపాటు సర్వీసులో నాకు అనేక మంది సహకరించారు. సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లు చూశా'అని మాజీ డీజీపీ ద్వారకా తిరుమల రావు వెల్లడించారు.

**పోలీసు వ్యవస్థను ఎంతో బలోపేతం చేశా..** 'సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారాం. సైబర్ క్రైమ్, గంజాయి, చిన్నారులపై నేరాల విషయంలో చర్యలు చేపట్టాం. విపత్తుల సమయంలో ఏపీ పోలీసులు సాహసోపేతంగా పనిచేశారు క్రమశిక్షణ, నిజా యతీ, సంకల్పం కలిగి ఉంటే మంచి ఫలితాలు వస్తాయి'అని మాజీ డీజీపీ ద్వారకా తిరుమల రావు అన్నారు. 'కేసుల విచా రణలో నూతన విధానాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రభు త్వ సహకారం వల్లే పోలీస్ వ్యవస్థను బలోపేతం చేశా. గం జా యి, చిన్నారులపై నేరాలు, సైబర్ క్రైమ్ విషయంలో చర్య లు చేపట్టాం'అని మాజీ డీజీపీ ద్వారకా తిరుమలరావు పేర్కొ న్నారు.

**కసబ్‌ను విచారించిన పోలీసు అధికారులలో నేనూ ఒకడిని**

గత మూడు దశాబ్దాల్లో డిపార్ట్‌మెంట్‌లో చాలా మార్పులు వచ్చాయి. కష్టపడి పనిచేసి పేదలకు, నిరుపేదలకు న్యాయం చేయాలి అంటూ యువ అధికారులకు మాజీ డీజీపీ ద్వారకా తిరుమలరావు సలహా ఇచ్చారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాల రేటును తగ్గించేందుకు, డిపార్ట్‌మెంట్‌ను పటిష్టం చేసేందుకు తనవంతు కృషి చేసినట్లు వెల్లడించారు. ఎంతో సంతృప్తితో పదవీ విరమణ చేస్తున్నానని ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. 2008 నవంబర్ 26న ముంబై దాడి సమయంలో పోలీసు బలగాలచే సజీవంగా పట్టుబడిన తీవ్రవాది అజ్మల్ కసబ్‌ని విచారించిన పోలీసు అధికారులలో తాను ఒకడిని అని ద్వారకా తిరుమల రావు పేర్కొన్నారు.

**ప్రతీ జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి**

విజయనగరం జిల్లా రెల్లి గ్రామంలో గ్రేహౌండ్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, ఆగిరిపల్లి సమీపంలోని ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ రానున్నాయని మాజీ డీజీపీ ద్వారకా తిరుమల రావు స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీసీటీవీ కెమెరాలు మరియు డ్రోన్ల వంటి సాంకేతిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా నిఘాను మెరుగుపరచవచ్చు అని తిరుమల రావు అభిప్రాయపడ్డారు. ఈ పరేడ్ కార్యక్రమంలో క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ) డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవిశంకర్ అయ్యనార్, అదనపు డైరెక్టర్ జనరల్ (లా అండ్ ఆర్డర్) ఎన్. మధుసూధన్ రెడ్డి, అదనపు డైరెక్టర్ జనరల్ (ఇంటెలిజెన్స్) మహేష్ చంద్ర లడ్డా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ప్రసంగం పేలవంగా ఉంది -సోనియాగాంధీ

-న్యూఢిల్లీ : నేడు పార్లమెంటు సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఆమె ప్రసంగంపై రాజ్యసభ ఎంపి కాంగ్రెస్ నేత సోనిగాంధీ స్పందించారు. పార్లమెంటు వెలుపల రాష్ట్రపతి ప్రసంగంపై స్పందించమని మీడియా ప్రతినిధులు అడగడంతో.. 'రాష్ట్రపతి చాలా పేలవంగా ఉంది. ప్రసంగంలో తప్పుడు వాగ్ధానాలే ఉన్నాయి. ఆమె చివరి వరకు మాట్లాడలేక అలసిపోయారు' అని అన్నారు. ఆ తర్వాత రాష్ట్రపతి ప్రసంగంపై రాహుల్ గాంధీ కూడా స్పందించారు. తన తల్లి మాటలను రాహుల్ సమర్థించారు.

బోరింగ్ నో కామెంట్స్? రాష్ట్రపతి చెప్పిన విషయాన్నే పదేపదే చెప్పారు? అని అన్నారు.మరోవైపు రాహుల్ వ్యాఖ్యలపై బిజెపి నేతలు మండిపడ్డారు. 'సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ వంటి నాయకులు రాష్ట్రపతిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయకూడదు. ద్రౌపది ముర్ము ఆదివాసీ కుటుంబానికి చెందినవారు. ఇప్పుడు ఆమె మన దేశ ప్రథమ పౌరురాలు. కాంగ్రెస్ జమీందారీ మనస్తత్వం దానిని అంగీకరించదు. అందుకే వారు ఆమె ప్రసంగాన్ని వ్యతిరేకిస్తున్నారు' అని బిజెపి ఎంపి సుకాంత మజుందార్ అన్నారు.

# రథసప్తమినాడు పకడ్బందీ ఏర్పాట్లు -టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

మొదటిపేజీ తరువాయి

పుష్పాలంకరణ, విద్యుత్ అలంకరణలతో తిరుమల ముస్తాబు అవుతోందన్నారు. 8 లక్షల లడ్డూలు నిల్వ చేసి ఉంచామన్నారు. తిరుపతిలో జనవరి 8న జరిగిన దురదృష్ట ఘటనను దఅష్టిలో పెట్టుకొని...రథసప్తమి నాడు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పగడ్బందీ చర్యలు



తీసుకుంటున్నామని తెలిపారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా సామాన్య భక్తులకు మెరుగైన సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించామన్నారు. మహాకుంభామేళా ప్రయాగ్ రాజ్ లో టీటీడీ నమూనా ఆలయం అద్భుతంగా ఉందని తెలిపారు. రోజుకు 10 వేల మంది భక్తులు దర్శించుకుంటున్నారని అన్నారు. తిరుమల తరహాలో అన్నప్రసాదాలను పంపిణీ చేస్తున్నామని వివరించారు.

# నేను కొడితే మామూలుగా ఉండదు.. వాళ్ల మెడలు వంచుతా : కేసీఆర్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కార్యకర్తలతో కేసీఆర్ సమావేశమయ్యి కీలక వ్యాఖ్యలు చేశారు. " ఇన్ని రోజులుగా నేను మౌనంగా ఉన్నా.. గంభీరంగా చూస్తున్నా. నేను కొడితే మామూలుగా ఉండదు. తెలంగాణ శక్తి ఏందో కాంగ్రెస్ వాళ్లకు చూపించి మెడలు వంచుతా. కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ ప్రజలు సంతోషంగా లేరు. కాంగ్రెస్ వాళ్లు దొరికితే ప్రజలు కొట్టేలా ఉన్నారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటేశారు. నిన్న కాంగ్రెస్ వాళ్లు ఓటింగ్ పెడితే మనకే ఎక్కువ ఓటింగ్ వచ్చింది. నేను చెప్పినా వినలేదు. అత్యాసకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారు. మన విజయం తెలంగాణ విజయం కావాలి. భూముల ధరలు అమాంతం పడిపోయాయి. ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కండి. ఫిబ్రవరి నెలాఖరును భారీ బహిరంగ సభ పెడుతున్నాం. మీరందరూ తప్పకుండా రావాలి. ఓట్ల కోట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటుంది. సంగమేశ్వ, బసవేశ్వర టెండర్లను ఎందుకు పిలవలేదు. కాంగ్రెస్‌పై అంతటా అసంతఅప్తే. అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచేసింది. పాలన వైఫల్యాలను ఎత్తి చూపితే కేసులు పెడుతున్నారు. రైతుబంధుకి రాంరాం, దళిత బంధుకు జైభీం చెబుతారని ఆనాడే చెప్పా. అన్నీ మబ్బులు తొలగి పోయి అన్నీ బయటకు వస్తున్నాయి. మంచేదో చెడేదో ప్రజలకు తెలుస్తోంది. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటేశారు. రాబోయే రోజుల్లో విజయం మనదే. మనం విజయం తెలంగాణ విజయం కావాలి. కైలాసం ఆడితే పాము మింగినట్లుగా ఉంది పరిస్థితి. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారు. ఫామ్ హౌస్‌లో పంటలే ఉంటాయి కదా " అని కేసీఆర్ ప్రసంగించారు.

అక్టోబర్,



ప్రజాభూమి



## ప్రభుత్వం ఇంటి నిర్మాణాల కోసం కేటాయించిన స్థలంలో నిర్మాణాలు చేపట్టాలి



ప్రజాభూమి, ముద్దనూరు

మండల పరిధిలోని 16 హౌసింగు లేఔట్ల నందు ప్రభుత్వ స్థలము మంజూరు అయిఉండి ఇంతవరకు బేస్మెంట్ కూడా నిర్మించుకొని లబ్ధిదారులకు ప్రభుత్వ ఆదేశాలమేరకు వెంటనే లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టాలని ఇన్చార్జి ఏఈ గురురాజా ఓ ప్రకటనలో తెలిపారు అలా నిర్మించుకోని వారికి త్వరలో స్థలము రద్దు చేయడము ప్రభుత్వ ఆదేశానుసారం రద్దు కాబడుతుందని అన్నారు.కావునా లబ్ధిదారులు వీలైనంత త్వరగా ప్రభుత్వం మంజూరు చేసిన స్థలము నందు మీ యొక్క సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ సహాయముతో పునాదులు వేసి గృహం నిర్మించుకోవలసిందిగా లబ్ధిదారులకు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ఏలేశ్వరం తహశీల్దార్ పదవి విరమణ.....
## ఘనంగా సత్కరించిన ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి నరసింహమూర్తి.




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం :

ఏలేశ్వరం మండల తహశీల్దార్ ఆర్.వి.వెంకటేశ్వరరావు చేసిన సేవలు ఎనలేనివని ఏలేశ్వరం మండల అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహ మూర్తి కొనియాడారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం తహశీల్దార్ ఆర్.వి.వెంకటేశ్వర రావు పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసారు . ఈ సందర్భంగా ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, వైస్ ఎంపిపి చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావులు హాజరయ్యి తహశీల్దార్ కు శాలువలతో ఘనంగా సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు, జ్ఞాపికలు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి గొల్లపల్లి మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఎంతో పని వత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గొప్ప విషయమని, ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని ,మీరు చేసిన సేవలు ఎంతో ఘననీయమని మీరు, మీ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.విజయ్ బాబు, ఎంపిపి కొప్పుల బాబ్జి, రెవిన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వాసవీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం
### -ప్రత్యేక పూజలు ఆర్యవైశ్యులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్





ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం ఆర్యవైశ్యులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెల్లవారు జాము నుండి దేవాలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. పట్టణంలోని మెయిన్ బజార్ లో వెలిసిన అమ్మవారి దేవాలయం తో పాటు, డిఆర్ కాలనీ లో ఉన్న కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సైతం ఆత్మార్పణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా మెయిన్ బజార్ లో ఉన్న అమ్మవారి దేవాలయంలో తెల్లవారుజామున సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. నవగ్రహ శాంతి, శాంతిహోమాలను వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకార్చనలు చేశారు. దీనికి తోడు మూలవిరాట్ అమ్మవారి విగ్రహాన్ని బంగారు చీరతో ప్రత్యేకంగా అలంకరించి వివిధ ఆభరణాలను ధరింప చేశారు. మధ్యాహ్నం మహా మంగళహారతి అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాల వినియోగం చేశారు. పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో దేవాలయంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య, యువజన, కుసుమపుత్రి తదితర ఆర్యవైశ్య అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి అభివృద్ధికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కృషి



ప్రజాభూమి, అనంతపురము

అనంతపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి స్థానిక ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తను వంతు కృషి చేస్తున్నారు. సీఎస్ఆర్ ఫండ్స్ తో పాటు ఎంపి నిధుల ద్వారా నిధులు తీసుకొస్తున్నామని ఆయన గురువారం అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆసుపత్రి అభివృద్ధి నూతన కమిటీ సభ్యులు నర్సింహులు, విశాల ఫెర్రర్, రవికాంత్ రమణ, తదితరులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జరిగిన జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశంలో ప్రకటించి ఆ దిశగా చర్యలు చేపట్టారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యుత్తమ వైద్య సేవలను ప్రజలకు అందించే దిశగా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా..రూ.65 లక్షలతో సెంట్రల్ ల్యాబ్, రూ.2. 35 లక్షలతో మొబైల్ వాన్, రూ.3. 35 లక్షలతో మదర్ బ్రెస్ట్ మిల్క్ బ్యాంకు వంటివి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే, ఒక కోటి రూపాయలతో కాజువాల్టీ వార్డ్ అభివృద్ధికి ఖర్చు చేయబోతున్నామన్నారు.ఎంపీ నిధులు ద్వారా..రూ.75 లక్షలతో రోగుల సహాయక సిబ్బంది ( పేషెంట్ అటెండర్) కొరకు విశ్రాంతి భవనము నిర్మాణానికి, రూ.10 లక్షలతో మదర్ బ్రెస్ట్ మిల్క్ బ్యాంకు నిర్మాణానికి, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు కార్పొరేట్ సంస్థల సహాయాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## ఎన్.సి.సి.క్యాంపుకు ఏర్పాట్లు పూర్తి-రెండు రోజులపాటు క్యాడేట్లకు పరీక్షలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని చిన్మయ విద్యాలయంలో శని ఆదివారాలలో నిర్వహించే నేషనల్ క్యాడేట్ కార్ప్ (ఎన్.సి.సి.)పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 6వ ఆంధ్రా బెటాలియన్ పరిధిలోగల 20 పాఠశాలల నుండి 650 మంది విద్యార్థిని విద్యార్థులకు సిద్ధాంతపరమైన, ఆచరణాత్మకమైన పరీక్షలు నిర్వహించనున్నారు. 'ఏ' సర్టిఫికెట్ కోసం ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఇందు కొరకు బెటాలియన్ నుండి కమాండింగ్ ఆఫీసర్ , ఏఎన్ఓలు, సీటీవోలు పాల్గొననున్నారు. విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిమిత్తం చిన్మయ విద్యాలయం పాఠశాల క్రీడా మైదానంలో గుడారాలను ఎన్ సి సి అధికారుల తో కలిసి విద్యాలయ ఏఎన్ఓలు నవీన్ కుమార్, ఎం. ప్రత్యూష లక్ష్మి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ ఏర్పాట్లకు విద్యాలయ మేనేజ్ మెంట్, ఉపాధ్యాయ బృందం ఎంతో సహకారం అందిస్తున్నట్లు పరీక్షల నిర్వహణ అధికారులు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు దినసరి వేతనం రూ. 300 అందాల్సిందే

- క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సరైన ప్రణాళికతో వ్యవహరించాలి
- క్రమశిక్షణ రాహిత్యం కనిపిస్తే ఉపేక్షించను
- ఎస్డబ్ల్యూపీసీ కేంద్రాలన్నీ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలి
- తడి-పొడి చెత్త సేకరణ, నిర్వహణ సరైన విధంగా జరగాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయ వాడ:

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు దినసరి సగటు వేతనం రూ. 300 హక్కుగా పొందేలా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సరైన ప్రణాళికతో పనులు చేపట్టేలా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు.

శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లుతో ఉపాధి హామీ పథకం, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు, పెన్షన్ల పంపిణీ తదితరాలపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ తదితరులకు సరైన అవగాహన కల్పించి, ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ. 300 లభించేలా డ్వామా అధికారులు, ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. పని మార్కింగ్, మస్టరింగ్ విషయాల్లో స్పష్టమైన అవగాహనతో వ్యవహరించాలన్నారు. పటిష్ట పర్యవేక్షణ అవసరమని అప్పుడే లక్ష్యాలను చేరుకునేందుకు వీలవుతుందన్నారు. విధుల నిర్వహణలో ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే ఉపేక్షించేది లేదని, క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. 286 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న 264 ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలు (ఎస్డబ్ల్యూపీసీ) పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలన్నారు. కేంద్రాలు లేని 22 గ్రామ పంచాయతీల్లో వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏవైనా మరమ్మతులు అవసరమైతే వెంటనే పూర్తిచేసి, నిర్వహణలోకి తీసుకురావాలన్నారు. అన్ని కేంద్రాలను రహదారితో అనుసంధానం చేసి ఫెన్సింగ్తో పాటు వర్మీ సీడింగ్ జరిగేలా కృషిచేయాలన్నారు.



### స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రపై ప్రత్యేక దృష్టిపెట్టండి:

గ్రామ పంచాయతీల్లో ప్రతి వెయ్యిమందికి ఒక క్లాప్ మిత్ర ఉండేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని గ్రామ పంచాయతీల్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర అమలుకు చొరవచూపాలని, 100 శాతం తడి, పొడి చెత్తను సేకరించేలా చూడాలన్నారు. అవగాహన శిబిరాల నిర్వహణ, చెత్తనుబట్టి వేర్వేరుగా సేకరించడం, బిన్స్ను అందుబాటులో ఉంచడం వంటివి చేయాలన్నారు. అదేవిధంగా హౌస్హోల్డ్ డేటాబేస్ సర్వేలో భాగంగా గృహాల జియోట్యాగింగ్, డేటా అనుసంధాన ప్రక్రియను పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

### ఉదయం 6 గంటలకే పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలి:

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని, ఉదయం 6 గంటలకు పంపిణీని ప్రారంభించి, మొదటిరోజే పూర్తిచేసేందుకు కృషిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 2,29,913 పెన్షన్లకు రూ. 98.20 కోట్లు విడుదల చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. టెలికాన్ఫరెన్స్లో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డ్వామా పీడీ ఎ.రాము, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## జొన్నాడ ఫ్లైఓవర్ బ్రీడ్జ్ నిర్మాణం పనులు పునః ప్రారంభించాలి..
### - జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం

జొన్నాడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వారం రోజుల్లో పూర్తిస్థా యిలో పున: ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబం ధిత గుత్తేదారులు రహదారులు భవనాలశాఖ జాతీయ రహదారుల ఇంజనీర్లను ఆదేశించారు శుక్రవారం స్థానిక కలెక్టరే ట్ నందు గుత్తేదారులు ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఫ్లై ఓవర్ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ కారణాల మూలంగా నిలిచిపోయిన నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు ఇప్పటికే బ్రిడ్జి నిర్మాణ పనులులో జాప్యాలు ఎదురయ్యాయని వీటిని అధిగమించి నిర్మాణ పనులలో మరింత పురోగతిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. వారం రోజులలో పనులను పున: ప్రారంభించాలని ఆదేశించారు.ఫ్లై ఓవర్ నిర్మాణానికి అవసరమైన మట్టిని సమకూర్చడం జరుగు



తుందని అయితే శాస్త్రీయంగా పరిశోధన చేసి ఏ ప్రాంతంలో మట్టి నిర్మాణానికి అనువుగా ఉంటుందో నిర్ధారించుకోవాలన్నారు. స్ట్రక్చర్ల నిర్మాణం తదితర పనులను పురోగతిని సాధించాలన్నారు. ఫిబ్రవరి 14, 15, తేదీ లలో ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. రావులపాలెం గ్రామంలో నిత్యం ఉండే ట్రాఫిక్ రద్దీని క్రమ బద్ధీకరించేందుకు వీలుగా ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు సమగ్ర ప్రతిపాదనలు భూసేకరణ, ఫ్లైఓవర్ నిర్మాణం అంశాలపై సిద్ధం చేయా లని జాతీయ రహదారులు ఇంజనీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల అథారిటీ ఆఫ్ ఇండియా పథక సంచాలకులు డి సురేం ద్రనాథ్ సృష్టి కాంట్రాక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్ రామకృష్ణ టీం లీడర్ కన్సల్టెన్సీ ఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొ న్నారు.

## ఏలేరు జలాశయంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం,

ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా ఏలేశ్వరం మండలం జడ్డంగి అన్నవరం గ్రామం వద్ద ఏలేరు జలాశయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో సుమారు 1,38,600 కట్ల,రోహు, మృగాలా వంటి మేలు జాతి నాణ్యమైన చేప పిల్లలను ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం సబ్సిడీతోను,బీసీలకు 40 శాతం సబ్సిడీతోను మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి కె కరుణాకరరావు చేప పిల్లలను విడుదల చేసిన మాట్లాడుతూ రిజర్వాయరులో మత్స్య సంపదను పెంచుట ద్వారా లైసెన్సుడ్ మత్స్యకారులకు ప్రయోజనకరంగా ఉంటూ వారి జీవన ప్రమాణాలు పెంచుకొనుటకు



తోడ్పడుతుందని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మత్స్యకారులకు ఎన్ఎఫ్డిపి గుర్తింపు ప్రొవిజనల్ ధ్రువపత్రాలను పంపిణీ చేశారు.మండల అభివృద్ధి అధికారి కె.వి సూర్యనారాయణ మాట్లాడుతూ మత్స్యశాఖ తరపున అందించే అన్ని పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ముందంజ వేయాలని,అభివృద్ధి పథంలో నడవాలని మత్స్యకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాకినాడ ఎఫ్ డి ఓ ఆర్ నూకరాజు,మత్స్య శాఖ ఇన్స్పెక్టర్ బి రాజేంద్రరావు,ఫీల్డ్ మాన్ కె సురేష్,గ్రామ మత్స్య సహాయకులు వి. శ్రీనుబాబు,జె అచ్చిరాజు,జె సునీత,ఎం మౌనిక,మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మరియు మత్స్యకారులు పాల్గొన్నారు

## జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి వెళ్లాడు..

- -చంద్రబాబు వాటిని తీరుస్తూ.. అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు
- -ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- -వైసీపీ నాయకుల విమర్శలపై ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ ఆగ్రహం
- -గత ఐదేళ్లలో ఎన్నిరోడ్లు నిర్మించారో చెప్పాలని డిమాండ్

ప్రజాభూమి, రాప్తాడు :

జగన్ పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిపోతే.. ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిన్నింటినీ తీరుస్తూ అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పలు చోట్ల రోడ్ల నిర్మాణాలకు భూమి పూజలు, నిర్మాణం పూర్తైన రోడ్లను వారు ప్రారంభించారు. ముందుగా శుక్రవారం ఉదయం రాప్తాడు మండలం హంపాపురం సమీపంలోని మౌనగిరి ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీ అంబిక, ఎమ్మెల్యే సునీత భూమి పూజ చేశారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేటాయించిన 20లక్షల నిధులతో ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీ అంబికా దంపతులు కూడా పాల్గొన్నారు. ఒక పండుగ వాతావరణలో ఈ భూమి పూజ కార్యక్రమం జరిగింది. అనంతరం ఎంపీ అంబికా దంపతులతో పాటు ఎమ్మెల్యే సునీత మౌనగిరి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం రామగిరి మండలం ఎగువపల్లి నుంచి కొత్తగాదిగకుంట వరకు వయా పి.ఆర్.కొట్టాల గ్రామం మీదుగా 3కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించే 5కిలోమీటర్లు తారు రోడ్డుకు ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ భూమిపూజ చేసి, స్వయంగా హిటాచి నడిపి శ్రీరామ్ పనులు ప్రారంభించారు. అనంతరం పి.ఆర్.కొట్టాల గ్రామంలో 29.50లక్షలు ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ పనులకు ఇంకనూ అవసరమైన 40లక్షల నిధులను సమకూర్చుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పని చేయకుండా రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. 10లక్షల కోట్లు అప్పులు చేసి జగన్ దిగిపోతే.. ప్రతి ఏటా దీనికి 71వేల కోట్లు అసలు, వడ్డీ ఈ ప్రభుత్వం చెల్లించాల్సి వస్తోందన్నారు. పైగా వివిధ శాఖల్లో చెల్లించాల్సిన బకాయిలే 1లక్షా 40వేల కోట్లు ఉన్నాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో బకాయిలు పెట్టలేదన్నారు. తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి తినేశారన్నారు. జగన్ విలాసాలు, జల్సాలకు దుబారా చేసిన





ప్రభుత్వ సొమ్ము 20వేల కోట్లు వరకు ఉందన్నారు. ఇలా మొత్తం రాష్ట్రాన్ని దివాళా తీయించిన పరిస్థితి ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవంతో రాష్ట్రాన్ని నెట్టుకొస్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఇంత క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఓ వైపు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తూనే.. అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతనే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులు, నూతన రోడ్లు నిర్మిస్తుంటే వైసీపీ నాయకులు, వారి కరపత్రికలో అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎగువపల్లి నుంచి కొత్తగాదిగకుంట రోడ్డు 3కోట్లతో నిర్మిస్తామని చెబితే.. ప్యాచ్ వర్క్ చేయలేదంటూ పొంతనలేని ఆరోపణలు చేశారన్నారు. ఇప్పుడు రోడ్డు పనులు ప్రారంభించామని.. దీనికి ఏం సమాధానం చెబుతారన్నారు. గత ఐదేళ్లో రోడ్లన్నీ సర్వ నాశనం చేశారన్నారు. మంజూరైన రోడ్లను కూడా తమ కమీషన్ల కోసం చేయనివ్వకుండా తోపుదుర్తి సోదరులు అడ్డుకున్నారన్నారు. ఎన్ని ఇబ్బందికర పరిస్థితులున్నా.. నియోజకవర్గంలో రోడ్ల సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మారపు మురళి,మండల కన్వీనర్ పంపు కొండప్ప ,ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, ఎంపీటీసీ రవి ,ప్రతాప్,జయప్ప ,మధు డీలర్ వెంకీ, మరోరు గోపాల్ ,సాకే జయరాములు,నారాయణస్వామి ,ఇంద్ర,కొండప్ప , గోనిపట్ల సీనా ,గంగలకుంట కిష్ట ,ఎంపీటీసీ జాఫర్ ,గుజ్జల నారాయణస్వామి ,సీతారాముడు తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజాభూమి

ఏలూరు

## జగదాంబ అమ్మవారి కమిటీ చైర్మన్ గా చిరి వెంకటేశ్వరరావు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



రానున్న జగదాంబ అమ్మవారి ఉత్సవాలు దృష్టిలో ఉంచి పోలవరం చిర్రి బాలరాజు , ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన కార్యదర్శి గడ్డమనుగు రవి సమక్షం లో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ వెంకటేశ్వర కమిటీలు నిర్ణయించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా కొండపల్లి ప్రసాదు, కోలా మధు, కార్యదర్శులుగా కుందేటి దారా మధు లను ప్రకటించారు.ఈ ఉత్సవాలు మరింత అద్భుతంగా చెయ్యాలి, ఎటువంటి సహకారం ఐన మా తరువాత ఉంటుంది , భక్తులు ఎటువంటి ఇబ్బంది కలగకూడదు అని కొత్త నియమితులైన వారికి సూచించారు.అలాగే వారందరకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా వీరభద్ర స్వామి కల్యాణోత్సవాలు
### - వీరభద్ర స్వామి కళ్యాణం 8వ తేదీ నుండి ప్రారంభం

ప్రజా భూమి, కామవరపుకోట



ప్రసిద్ధిగాంచిన కామవరపుకోట శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి తిరు మహోత్సవం ఫిబ్రవరి 8వ తేదీ నుండి ప్రారంభమవుతున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో స్వామివారి ప్రచార పత్రాలను కమిటీ విడుదల చేసింది. ఫిబ్రవరి 8వ తేదీ నుండి తొమ్మిది రోజులు పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని కమిటీతో చెప్పారు.ఇందులో భాగంగా 11వ తేదీన గండి దీపములు 12వ తేదీన స్వామివారి అమ్మవారి కళ్యాణం, 13వ తేదీన రథోత్సవ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి నుండి కళ్యాణం కొరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## రికార్డులు సక్రమంగా ఉండాలి..
## అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి..

ప్రజా భూమి ప్రతినిధి గంగవరం :



వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించుకోవాలని రహదారి భద్రత నిబంధనలు సక్రమంగా పాటించాలని అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి సూచించారు. శుక్రవారం రాత్రి స్థానిక వై జంక్షన్ లో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా రికార్డులు సక్రమంగా లేని వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని ఆటో డ్రైవర్లకు సూచించారు .ఆయన వెంట గంగవరం పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో
## ఘనంగా ముగిసిన జాతీయ స్థాయి టెక్ హ్యాకథాన్.







ప్రజాభూమి గండేపల్లి.

దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు పరిశ్రమ 4.0 సాంకేతికతలను ఉపయోగించి వాస్తవ ప్రపంచ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను రూపొందించేందుకు ఒక సృజనాత్మక వేదికగా ఐడేతాన్ 2025 పోటీని ఆదిత్య యూనివర్సిటీ సూరంపాలెం లో జనవరి 30, 31 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఏఐసీ టీ హబ్ ఫౌండేషన్ మరియు టేకి బిట్ సంస్థలతో కలిసి నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పోటీలో భారతదేశంలోని 20కి పైగా ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీలకు చెందిన 300 మందికిపైగా విద్యార్థులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు.ఈ హ్యాకథాన్‌లో కృత్రిమ మేధస్సు (ఏ1), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఎల్ వో టి), రోబోటిక్స్, బిగ్ డేటా, మెకాట్రానిక్స్ వంటి ప్రముఖ పరిశ్రమ 4.0 సాంకేతికతలను ఉపయోగించి రియల్-టైమ్ సమస్యల పరిష్కారాలను అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యార్థులు స్మార్ట్ అగ్రికల్చర్, హెల్త్‌కేర్, ఎనర్జీ మానేజ్మెంట్, స్మార్ట్ ట్రాన్స్‌పోర్టేషన్, క్లీన్ ఎనర్జీ వంటి విభిన్న రంగాల్లో తమ వినూత్న ఆలోచనలనుప్రదర్శించారు.ఆదిత్య యూనివర్సిటీ, సూరంపాలెం అనేది దేశంలోనే అత్యుత్తమ ప్రైవేట్ యూనివర్సిటీలలో ఒకటిగా గుర్తింపు పొందింది.విజేతలకు ప్రముఖ పరిశ్రమల మెంటోరింగ్, ఫండింగ్ అవకాశాలు, స్టార్టప్ మద్దతు వంటి ప్రత్యేక ప్రోత్సాహకాలు లభించనున్నాయి.కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ డా.సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా.ఎం.శ్రీనివాసరెడ్డి,ప్రో.వైస్ ఛాన్సలర్ డా ఎస్.రమశ్రీ, రిజిస్ట్రార్ డా జి.సురేష్,వివిధ విభాగాల డీన్ లు పాల్గొన్నారు.

## పాదగాయా క్షేత్రంలో మహాశివరాత్రి ఏర్పాట్లు కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఎస్ మధుసూదన్ మహాశివరాత్రికీ అన్ని శాఖ అధికారులతో సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో శ్రీ: రాజరాజేశ్వరి స్వామి దేవాలయ క్షేత్రంలో శుక్రవారం దేవదయ ధర్మదాయ శాఖ, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం, (పాదగాయా క్షేత్రం) పిఠాపురం గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మరియు పిఠాపురం నియోజికవర్గ శాసన సభ్యులు కోణెదల పవన్ కళ్యాణ్ పి. యస్. మధుసుధన్ మహా శివరాత్రి – 2025 ఏర్పాట్లు పై అన్ని శాఖల అధికారులతో పాదగాయా క్షేత్రం సమావేశ మందిరం నందు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ది : 24-02-2025 వ తేదీ సోమవారం నుండి ది: 28-02-2025 వ తేదీ శుక్రవారం వరకు ది: 24-02-2025 వ తేదీ సోమవారం శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణం, ది: 26-02-2025 వ తేదీ బుధవారం మహాశివరాత్రి, ది : 27-02-2025 వ తేదీ గురువారం రథోత్సవము మరియు ది : 28-02-2025 వ తేదీన శుక్రవారం తెప్పోత్సవము మరియు శ్రీ పుష్పోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించాలని, భక్తుల ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకొనవలసిన జాగ్రత్తలు, శాఖల మధ్య సమనమయం, చేయవలసిన ఏర్పాట్లు పై పలు సూచనలు చేయదమైనదని దేవస్థాన సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ దేవాలయం సిబ్బంది టౌన్ పోలీస్ స్టేషన్. ఎస్ఐ. మణికుమార్. సీఐ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ కనకారావు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ తదితరులు పాల్గొన్నారు .





## ఆదివాసీల సంక్షేమం అభివృద్ధికి కృషి: రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



ఆదివాసీల సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు అవసరమైన కృషి ఎస్టీ కమిషన్ ద్వారా చేస్తామని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. గత రెండు రోజులుగా పోలవరం నియోజకవర్గంలో పర్యటిస్తున్న శంకర్ నాయక్ శుక్రవారం బుట్టాయగూడెంలో పర్యటించారు. ఈ సందర్భంగా వివాదంలో ఉన్న భూములను పరిశీలించారు. ఇరు వర్గాల వారితో చర్చించి, ఇరు వర్గాల రికార్డులను పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక తహసిల్దార్ చలపతిరావును ఆదేశించారు. అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, ఏపీఓ పి వీఎస్ నాయుడు, తదితర అధికార బృందంతో పోలవరం మండలంలో కొండ రెడ్డి గిరిజన గ్రామం రెడ్డి కుంకాలను సందర్శించినట్లు చెప్పారు. గ్రామంలో ఆదివాసీలకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, వారి అభివృద్ధికి, సంక్షేమానికి కావలసిన అంశాలను చర్చించినట్లు చెప్పారు. గిరిజన గ్రామాల్లో అనేక సమస్యలను ఆదివాసీలు ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. గ్రామాల్లో కనీస మౌలిక వసతులు లేక ఆదివాసీలు ఇబ్బందులు పడుతున్నట్లు గ్రహించామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందుకోవాల్సిన అర్హులు చాలామంది ఉన్నారని, వారందరికీ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం ముందుకు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం గిరిజనులు ఇంకా పోరాటలు చేస్తున్నారని తెలిపారు. భూ సమస్యలు కూడా ఎక్కువగా కనబడుతున్నాయని, సాగులో ఉన్నప్పటికీ భూమి పై హక్కులు లేవని కొందరు గిరిజనులు వాపోతున్నట్లు తెలిపారు. ఇటువంటి సమస్యలపై సంబంధిత శాఖలు చురుకుగా వ్యవహరించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. గిరిజన గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, అంగన్వాడి, విద్య, వైద్య సదుపాయాలు, గృహ నిర్మాణం తదితర మౌలిక వసతులను ఆదివాసీలకు పూర్తిస్థాయిలో సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు రాష్ట్ర ఎస్టీ కమిషన్ కృషి చేస్తుందని చెప్పారు. దీని ద్వారా విద్య ఉద్యోగ రంగాలలో 100% అవకాశాలు లభిస్తాయని అన్నారు. అనంతరం గిరిజనేతర రైతు సంఘం నాయకుడు కరాటం సునీల్ తో మాట్లాడుతూ గిరిజన, గిరిజనేతరులు మధ్య సత్సంబంధాలు అవసరమని, గిరిజనుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. పరస్పర అవగాహనతో, వివాదారహితంగా సమస్యలను పరిష్కరించుకొని గిరిజన గిరిజనేతరులు అభివృద్ధిని సాధించాలని సూచించారు. ఈయన వెంట ఏపీవో పి వీఎస్ నాయుడు, ఏ ఎం ఓ శిరమయ్య, ఎస్సై దుర్గా మల్లేశ్వరరావు, తహసిల్దార్ చలపతిరావు, డిప్యూటీ తాహసిల్దార్ పాయం రమేష్, వి ఆర్ ఎ పోతురాజు, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఎస్టీ కమిషన్ దృష్టికి విద్యారంగం, భూ సమస్యలు

### ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన విద్యాసంస్థల లోని సమస్యలు, ఆదివాసీ భూ సమస్యలు పరిష్కారం చేయాలనీ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్ కోరారు రాష్ట్ర ఎస్ టి కమిషన్ సభ్యుడు వి. శంకర్ నాయక్, ఐటీడీఏ, రెవెన్యూ శాఖ అధికారులు శుక్రవారం పోలవరం మండలంలోని కుంకాల, రెడ్డి కుంకాల గ్రామాల సందర్శనకు వచ్చిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం తరుపున పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలలకు జీసీసీ నుంచి సరఫరా చేస్తున్న సరుకులు నాణ్యత ఉండటం లేదని చెప్పారు. టెండర్ ధరలకు, సరఫరా అవుతున్న సరుకులకు పొంతన లేదన్నారు. ప్రస్తుతం ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని సూచించారు. వసతి గృహ విద్యార్థులకు పాత పద్ధతిలో కాస్మోటిక్ చార్జీలు (వస్తువులు ) అందజేయాలనీ అన్నారు. అన్ని విద్యాసంస్థలకు విద్యార్థుల ఆరోగ్యం చూసుకునేందుకు ఎ ఎన్ యం లను నియమించాలన్నారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి ఎ ఎన్ ఎం లను నియమిస్తామని, కాస్మోటిక్ చార్జీలు పాత పద్ధతిలో అంద జేస్తామని హామీ ఇచ్చారని తక్షణమే హామీని అమలు చేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేలా ప్రభుత్వం కట్టుబడి ఉండాలని అన్నారు. ఏజెన్సీ భూ వివాదాలు పరిష్కారం కోసం ఇరు పక్షాల భూ రికార్డులు టైటిల్ వెరిఫికేషన్ చేసేలా రెవిన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదివాసీ గిరిజన చట్టాలు, సంక్షేమ పథకాలు సకాలంలో అందించాలని సూచించారు. అనంతరం సమస్యలపై ఎస్ టి కమిషన్ సభ్యులు వి శంకర్ నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వంకు నివేదిక అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడియం పండుదొర, మడివి చలపతిరావు, మడివి రాంబాబు, కాకి బాలరాజు, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మండలంలోని అచ్చయ్యపాలెం ఆలయంలో శ్రీ గంగానమ్మ,,పోతురాజు దేవతామూర్తుల విగ్రహాలను ఘనంగా ప్రతిష్టించారు. గ్రామ సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు, గ్రామ పెద్ద తెల్లం రంగారావు ఆధ్వర్యంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ట భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ పునరుద్ధరణకు కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ 5 లక్షల రూపాయల నిధిని అందించిందని సర్పంచ్ వెంకటేశ్వరరావు తెలిపారు. గిరిజన సంస్కృతులు, సంప్రదాయాలను మరుగున పడకుండా కాపాడుకునేసదాశయంతో విశాఖ మన్యం జిల్లా పాడేరు కు చెందిన వనవాసి కళ్యాణ ఆశ్రమం ద్వారా ఆలయంలో అందించారు. భక్తులు వంకాయల సత్యనారాయణ, కొమరం కుమార్, నిమ్మల గూడెం కు చెందిన వెత్స చిట్టిబాబు, తదితరులు ఆలయంలో అవసరమైన మకర తోరణం, హుండీ, గంట, తదితర అవసరమైన చెప్పారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్న సమారాధన జరిపించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్త దెయ్యాల సీతారామాంజనేయులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీలాద్రి రావు పేటలో శుభమస్తు ఏసి ఫంక్షన్ హాల్ ప్రారంభం

### టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ
### విశిష్ట అతిథిగా హాజరైన జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి. గండేపల్లి.



గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట వీరమ్మ పేరంటాల అమ్మవారి ఆలయం పక్కన దిడ్డి వెంకట్రాజు (చిన్న శ్రీను), షాపింగ్ కాంప్లెక్స్ అధినేతలు నిర్మాణం చేసిన శుభమస్తు ఏసీ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే టిటిడి బోర్డు నెంబర్ జ్యోతుల నెహ్రూ హాజరై ఫంక్షన్ హాల్ ప్రారంభించగా, విశిష్ట అతిథిగా హాజరైన జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ డైనింగ్ హాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ జగ్గంపేట మండలం, గండేపల్లి మండలం పరిసర ప్రాంత ప్రజలకు వివాహాది శుభకార్యములు నిర్వహించుకునేందుకు సర్వాంగ హంగులతో శుభమస్తు ఏసీ ఫంక్షన్ హాల్ ప్రారంభించడం జరిగిందని, ఇక్కడ తక్కువ చార్జీలతో ఎక్కువ సదుపాయాలు ఇవ్వడం జరుగుతుందని, ఫంక్షన్ హాల్, రూమ్స్, డైనింగ్ హాల్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర,కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, యర్రంశెట్టి బాబ్జి, దొమ్మ శ్రీను, కాటేపల్లి వీర భద్రరావు కన్నబాబు, భరత్ బాబు,వనపర్తి బద్రి, తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు న్యాయం చేయాలని ఆందోళన
### భారీగా సంఖ్యలో హాజరైన నిర్వాసితులు
### వీరికి మద్దతు తెలిపిన అఖిలపక్ష నాయకులు

ప్రజాభూమి,వేలేరుపాడు





నిర్వాసితులకు న్యాయం చేయాలని శుక్రవారం మండల కేంద్రమైన వేలేరుపాడు లో నిర్వాసిత ప్రజలు భారీ ఎత్తున ఆందోళన దిగారు. వరదలు వస్తే అన్ని గ్రామాలు ముంపుకు గురవుతుండగా. కాంటూర్ల పేరుతో దోబూచులాడటం ఎంతవరకు సబబని ప్రశ్నల వర్షం కురిపించారు.

తాట్కూరు గొమ్ము పంచాయతీ పరిధిలో 45కాంటూరు లో గల గ్రామాలను 41.15 కాంటూర్ పరిధిలో కలపాలని చాగరపల్లి, గిగవారిగుంపు, కోర్రాజులగూడెం, సుద్ద గుంపు,తాట్కూరు గొమ్ము కాలనీ గ్రామాల ప్రజలు శుక్రవారం అంబేద్కర్ సెంటర్ నుండి ర్యాలీగా వెళ్లి మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించారు. ప్రతి ఏటా వరదలతో ఇబ్బందులు పడుతున్నామని గతంలో 2022 జులైలో వచ్చిన భారీ వరదలకు మా గ్రామాలన్నీ ముంపునకు గురయ్యాయని అలాంటి గ్రామాలను 45 కాంటూర్ పరిధిలో కలపడం ఎంతవరకు సమంజసమని ఆ గ్రామాల ప్రజలు తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసారు. వీరికి సంఘీభావంగా సిపిఐ, సిపిఎం, మాస్ లైన్ ప్రజాపంద, వైసిపి, పార్టీలు ఆదివాసి సంఘాల నాయకులు ధర్నాకు మద్దతు తెలిపారు. అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ఈ గ్రామాలను గతంలో 45 కాంటూర్ లో కలిపారు. మరియు గత సర్వే కాలములో జీవనోపాది నిమిత్తం, చదువుల కై వేరే గ్రామాలలో ఉన్నటువంటి వారిని నాన్ రెసిడెన్షియల్ గా తిరస్కరించి నారు. 18 సంవత్సరాలు నిండిన వారిని ఒక్క రోజు తక్కువ ఉన్న యువతీ, యువకులను పరిగణ లోనికి తీసుకొనలేదు. అలానే తాట్కూరు గొమ్ము రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 385, 174, మరియు 176 అనే భూములకు నష్ట పరిహారం ఇవ్వలేదు బుట్టాయిగూడెం మండలం లోని ఆర్ అండ్ ఆర్ కాలనీలను రిజిస్టేషన్ చేసి నిర్వాసితులకు ఇప్పించ వలసిందిగా కోరారు. మరియు ఇవే గ్రామాలు కాకుండా యర్రబోరు, నడిమిగోమ్ము కాలనీ, పడమటిమెట్ట, మద్దిగట్ల, పాత పూచిరాల, వసంత వాడ, శివకాశి పురం తదితర గ్రామాలు కూడా 2022 సంవత్సరములో వరదలకు పూర్తిగా ముంపునకు గురయ్యాయని ఈ గ్రామాల నిర్వాసితులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ గ్రామాలు అన్నిటిని 41.15 పరిధిలోనికి తీసుకొని నష్ట పరిహారంను ఇప్పించి వారికి కేటాయించిన కాలనీలను, అన్ని వసతులతో రిజిస్ట్రేషన్ చేసి ఇప్పించి, నిర్వాసితులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని అఖిలపక్ష నాయకులు కోరారు.

ప్రజాభూమి
కాకినాడ

## బుచ్చియ్యపేట బాధితురాలికి యనమల ఫౌండేషన్ ఆర్థిక సాయం
### - అందజేసిన యనమల రాజేష్



ప్రజా భూమి తుని

అన్నార్తులకు అండగా యనమల ఫౌండేషన్ తన సేవలను అందించడంలో ముందువరుసలో నిలుస్తుంది.అందుకు అనుగుణంగా విద్యా,వైద్యం కోసం పేదింటి వారికి ఆపద్బాంధవి యనమల ఫౌండేషన్.ప్రభుత్వ విఫ్ యనమల దివ్య సారధ్యంలో తుని నియోజకవర్గ ప్రజలు పలిస్తే పలికే యనమల ఫౌండేషన్ సేవాకార్యక్రమాలు ప్రశంసలందుకుంటున్నాయి.ఇందులో భాగంగా ఇవాళ తొండంగి మండలం బుచ్చియ్యపేట అగ్నిబాధితురాలికి యనమల ఫౌండేషన్ పదివేలు ఆర్థిక సాయం అందించింది.ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ఆదేశాల మేరకు సీనియర్ నేత యనమల రాజేష్ కూటమి శ్రేణులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. యనమల ఫౌండేషన్ తరుపున పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసారు.ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈయన వెంట మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు, కాలిపోయిన చంద్రరావు, యాదాల సింహాచలం కొయ్యా కొండబాబు, మాజీ ఎంపీటీసీ గోవిందు,మారేటి లోవ రాజు, యనమల బాలగోవిందు,పేకేటి శ్రీను,మనిమెల కొండబాబు జనసేన నాయకులు పాల్గొన్నారు

## కోటనందూరు ఎస్సై సేవా దృక్పథం :అగ్ని బాధితురాలుకి చేయూత



ప్రజా భూమి కోటనందూరు

లా అండ్ ఆర్డర్ పరిరక్షణే ఉద్యోగ ధర్మంగా భావించకుండా కోట నందూరు సబ్ ఇన్స్పెక్టర్ టి.రామకృష్ణ ప్రజాహిత కార్యక్రమాలు పశంస లందుకుంటున్నాయి. ఆపదలో ఉన్న వారికి చేయూత అందిస్తూ అందరి నోటా ఆపద్బాంధవుడిగా నిలిచారూ ఎస్సై రామకృష్ణ.మండలంలోని భీమవరపంకోటలో జరిగిన అగ్ని ప్రమాదంలో బాధిత కుటుంబం కట్టుబట్టలతో మిగిలింది.ఘటనా స్థలానికి వెళ్ళిన ఎస్సై బాధితురాలిని పరామర్శించి పది వేలు విలువ చేసే రైస్ బ్యాగ్స్,వంటి పాత్రలు, బట్టలు అందజేసారు

## తునిలో కూటమి ఎమ్మెల్సీ ప్రచారం పేరాబత్తుల గెలుపు కోసం కృషి



ప్రజా భూమి తుని

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పట్టభద్రుల నియోజకవర్గంపై ఫోకస్ పెట్టిన కూటమి నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రచారం శంఖారావం పూరించారు .కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు కోసం పట్టభద్రుల మద్దతును కూడగడుతున్నారు.పట్టబద్రులైన ఓటర్లను నేరుగా కలిసి అధికార కూటమి అభ్యర్థిని గెలుపు బండెక్కించేందుకు సర్వశక్తులు ఒడ్డుకున్నారు.ఇందులో భాగంగా ఇవాళ తుని పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈప్రచారంలో రాజశేఖర్ సోదరుడు పురుషోత్తం,మల్ల గణేష్,మోతు కూరి వెంకటేష్,కుసుమంచి సత్యనారాయణ, దంతులూరి శ్రీనివాసరాజు, దంతులూరి బాబు,సత్యనారాయణ మాస్టర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు

## ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శైలజకి ఉత్తమ సేవా అవార్డు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణం లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శైలజ కి ఉత్తమ సేవా పురస్కారం అవార్డు లభించింది . ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్, వైస్ చైర్మన్ జొన్నాడ వీరబాబు లు శుక్రవారం డాక్టర్ శైలజ కి దుస్సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాగు రమేష్ మాట్లాడుతూ, కష్టపడి పనిచేసే వారికి అవార్డులు, రివార్డులు వెతుక్కుంటూ వచ్చి వరిస్తాయని, డాక్టర్ శైలజ పేషెంట్లను ఎంతో బాగా ట్రీట్ చేస్తారని, ఈ అవార్డుకు ఆమె వందకు వంద శాతం అర్హురాలు అని వ్యాఖ్యనించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం పట్టణ కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి ల తోపాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## జే కొత్తూరు లో భారీగా అన్నదానం

ప్రజా భూమి జగ్గంపేట

జేకొత్తూరు కనకదుర్గమ్మ వారిఅమ్మవారి గుడి దగ్గరకాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామ శివారు వెలసిన శ్రీ కనకదుర్గమ్మ వారి దేవాలయం నందు మాఘమాసం సందర్భంగా శుక్రవారం నాడు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని గ్రామ కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ గారి నేతృత్వంలో మడగల పెదకాపు గారు ఈరోజు అన్నదాన కార్యక్రమానికి విరాళం సమర్పించుకున్నారు ఈ కార్యక్రమం గురించి చైర్మన్ నకిరెడ్డి శివ మాట్లాడుతూ జె. కొత్తూరు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సహకారంతో ఈ కార్యక్రమాన్ని మాఘమాసం సందర్భంగా ప్రారంభించు చున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమానికి విరాళాలు ఇచ్చు దాతలు 9666971 585. సంప్రదించవలసిందిగా కోరారు. కనక దుర్గ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జె కొత్తూరు ఆలయ కమిటీ సభ్యులు కడప వెంకటరావు చింతల బాబురావు మోటార్ వెంకటరమణ గంట కామరాజు బద్ది సురేష్ 'తదితర భక్తులు పాల్గొన్నారు '



## జగ్గంపేటలోభక్తిశ్రద్ధలతో వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం

**పట్టు వస్త్రాల సమర్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి జ్యోతుల మణి,**
**ముఖ్యఅతిథిలుగా జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్,**
**రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)**





ప్రజాభూమి, జగ్గంపేట

స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్దగల కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ పూజలను మావిళ్ళపల్లి రామకృష్ణ వేద పండితులు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్, జగ్గంపేట శాసన సభ్యులు, టిటిడి బోర్డు నెంబర్ జ్యోతుల నెహ్రూ సతీమణి జగ్గంపేట కో–ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన జ్యోతుల మణి అనంతరం అమ్మ వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజలను పొట్టి రాజేష్ శ్రీవల్లి దంపతులు పీటలపై కూర్చుని భక్తిశ్రద్ధలతో వాసవీ మాతకుఉదయం పంచామృతాభిషేకం పతాకావిష్కరణతో ప్రారంభించి గణపతి పూజ, నవగ్రహ శాంతి హెూమం, పూర్ణాహుతి, కుంకుమ పూజ, లలిత సహస్రనామం, మహిళలు 108 ఒత్తులతో దీపారాధన నిర్వహించి వాసవి మాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్, జీను మణిబాబు, వాసవి క్లబ్ డిస్టిక్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, కొత్త బైరవ కృష్ణ, కొత్త రాము, బోండా నూకబాబు, మానేపల్లి వీర్రాజు గుప్తా, పాబోలు స్వామి, మాతం శెట్టి సాయిబాబా, బొండాడ జగన్, బోండా అయ్యప్ప, ముమ్మిడివరపు లలిత్ బాబు, మానేపల్లి రామానుజ, ఎస్ వెంకన్న బాబు, కాకి ఆనందం, బోండా రాం పండు, బోండా కాశి, ఏ ఎస్ ఐ సన్యాసిరావు, అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలు బోండా విజయ మల్లిక అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం

ప్రజాభూమి, ఏలేశ్వరం





శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ రోజు సందర్భంగా ఏలేశ్వరం మన కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవి క్లబ్ ప్లాటినం కపుల్స్ మరియు వనిత క్లబ్ మరియు ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం ఐదున్నర గంటల నుండి కుంకుమ పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారికి అభిషేకములు చేసినారు. అంతే కాకుండా ఈరోజు సాయంకాలం జై వాసవి అనే అమ్మవారి నినాదంతో ప్రమిదల వెలుగుల్లో నగర సంకీర్తన చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని మన ఎన్డీఏ కూటమి వారు రాష్ట్ర పండుగగా ఆమోదించి ఆర్యవైశ్య జాతిఖ్యాతిని పెంపొందించినందుకు వారికి మన ఆర్య వైశ్యులు తరపున ధన్యవాదాలు. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ లు అయినటువంటి కంచర్ల అశ్విని రమేష్ , ఇమ్మడిశెట్టి రత్న కృష్ణ ,వూర సుప్రియ మణికంఠ గార్లు, మరియు క్లబ్ సభ్యులు ఆర్య వైశ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

## వాసవి మాత కి పూజలు అభిషేకాలు నిర్వహించిన ఏలేశ్వరం వాసవి క్లబ్ మహిళలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ రోజు సందర్భంగా ఏలేశ్వరం మన కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవి క్లబ్ ప్లాటినం కపుల్స్ మరియు వనిత క్లబ్ మరియు ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం ఐదున్నర గంటల నుండి కుంకుమ పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారికి అభిషేకములు చేసినారు. అంతేకాకుండా ఈరోజు సాయంకాలం జై వాసవి అనే అమ్మవారి నినాదంతో ప్రమిదల వెలుగుల్లో నగర సంకీర్తన చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని మన ఎన్డీఏ కూటమి వారు రాష్ట్ర పండుగగా ఆమోదించి ఆర్యవైశ్య జాతిఖ్యాతిని పెంపొందించినందుకు వారికి మన ఆర్య వైశ్యులు తరపున ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ లు కంచర్ల అశ్విని రమేష్ , ఇమ్మడిశెట్టి రత్న కృష్ణ ,వూర సుప్రియ మణికంఠ క్లబ్ సభ్యులు ఆర్య వైశ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు



## అలమండ చలమయ్యకు జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ పరామర్శ

ప్రజా భూమి ఏలేశ్వరం

ఏలేశ్వరం కౌన్సిలర్ అలమండ చలమయ్య బ్రెయిన్ ఆపరేషన్ ఇటీవల చేయించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన ను కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ , కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు , ఏలేశ్వరం టౌన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పైల అయ్యప్ప, ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్ తదితరులు వారిని మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శించారు.వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చిలుకూరి రామ్ కుమార్ మాట్లాడుతూ, సీనియర్ రాజకీయ నాయకులైన అలమండ చలమయ్య ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## వైసీపీ చెత్త పాలనను సీఎం చంద్రబాబు ప్రజలకు చెప్పారు....

### 10 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు....
### పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



గడిచిన ఐదేళ్లలోని వైసీపీ పాలనలో అప్పటి సీఎం జగన్ చెత్త నిర్ణయాలతో 10 లక్షల కోట్లు వృధా చేయడమే కాకుండా దానికి సంబంధించి ఏడాదికి 71 వేల రూపాయలు వడ్డీలు కడుతూ మొత్తం ఒక లక్షా 40 వేల కోట్లను చెల్లించాల్సి వస్తుందని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్విఎస్ఎన్ వర్మ పేర్కొన్నారు. జగన్ అవగాహన లేని పాలన, నిధులు వృధాపై సీఎం చంద్రబాబు ప్రజలకు వివరించి చెప్పారన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని వర్మ వివరించారు. శుక్రవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో వర్మ విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి సీఎం చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చెప్పిన విషయాలను వివరించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ సీఎంగా పని చేసిన జగన్ ఆర్థిక అక్రమాలు చేసి లెక్కలు లేకుండా నిధులు దుర్వినియోగం చేశారన్నారు. దానికి సంబంధించి గత నాలుగు నెలలుగా లెక్కలు వేయడంతో విస్తుబోయిన నిజాలు బయటికి వచ్చాయని దాన్ని చంద్రబాబు బహిర్గతం చేశారన్నారు. గడిచిన ఎనిమిది నెలల్లో రాష్ట్ర ప్రగతి పథంలో ముందుందని దానికి అనుగుణంగా ప్రణాళికంగా సీఎం చంద్రబాబు గృహప్రకల్పన చేశారన్నారు. జగన్ హయాంలో 1లక్షా 46 వేల కోట్లను సంక్షేమ కార్యక్రమాలకు చెల్లించాల్సిన నిధులను ఆపివేశారని అలాగే 19 వేల కోట్ల ధనం వృధాగా ఖర్చు చేశారని తెలిపారు. ఎనిమిది లక్షల 27 వేల కోట్లను దోచేయగా ఎస్సీ, ఎస్టీ నిధులను దారి మళ్లించారన్నారు. జగన్ చేసిన అప్పులు ఎఫ్ఆర్బిఎం పరిధి దాటడంతో అప్పు తీసుకురాని పరిస్థితితో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారంటూ జగన్పై వర్మ మండిపడ్డారు. సంక్షేమ పథకాలు ఏమీ ఆగలేదని అన్ని సకాలంలోనే కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. జగన్ అవినీతి వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు రాకపోగా పారిశ్రామికవేత్తలు పారిపోయారన్నారు. రాష్ట్రానికి త్వరలోనే ఆరు లక్షల ముప్పై వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రానున్నాయని తద్వారా మూడు లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. సంక్షేమానికి అధిక ప్రాధానమిస్తున్న జగన్ 19 వేల కోట్ల ధనం వృధా చేయడం అతని చేతకాని పాలనకు నిదర్శనమన్నారు. జగన్ చేసిన మోసాన్ని చంద్రబాబు నిజాయితీగా ప్రజలకు తెలియజేశారన్నారు. కూటమి ప్రభుత్వం హామీలైన గ్యాస్ సబ్సిడీ అమలు చేసామని, ఉగాది నుంచి ఉచిత బస్సు ప్రయాణం, డీఎస్సీకి త్వరలోనే రూప కల్పన చేస్తామని వర్మ చెప్పారు. వైసీపీ నేతలు ఎవరైనా తనతో చర్చలకు వస్తే జగన్ అక్రమాలు నిరూపించడానికి సిద్ధమని వర్మ పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మడికి సన్యాసిరావు, ఏ శివ తదితరులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 7 లక్షడప్పులు వేల గొంతుల కు మద్దతుగా తెలుగులో మాదిగల భారీ డప్పుల ర్యాలీ.

ప్రజాభూమి తుని



ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7వ తేదీన లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి మద్దతుగా తునిలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొండేపూడి శంబాబాద్ ఆధ్వర్యంలో భారీ డప్పుల ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తుని తాసిల్దార్ కు తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేసి మాదిగ మరియు ఉపకులాల అభివృద్ధికి తోడ్పడాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే అన్ని రంగాలలో మాదిగ మరియు ఉప కులాల వారు నష్టపోయారని తమ గుండెచప్పుడు దేశానికి వినబడేలా డప్పు శబ్దాలతో మారుబోగే విధంగా వేల గొంతుల కళాకారులతో కార్యక్రమం చేపడుతున్నారని దానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మాదిగ మరియు ఉపకులాల వారు చంకన డప్పు వేసుకుని హైదరాబాద్ నడిబొడ్డున తమకు జరిగిన అన్యాయానికి నిరసనగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే తమ మాటకు విలువ ఇచ్చి డప్పు ప్రదర్శనలో పాల్గొన్న మాదిగ మరియు ఉపకులాల బిడ్డలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెదపూడి గవరయ్య,ఆరుగుల నూకరాజు, అనంతరపు రాజు, ఆరుగుల మోషే, మోర్తా అబ్బులు, దూలపల్లి చిన్న, డొక్కా అజయ్ బాబు, ఆరుగుల జగదీష్, తుమ్మలపల్లి కుమార్, టి జ్యోతి, యు. కుమారి, ఎస్సీ సెల్ నాయకులు తుమ్మలపల్లి నాని, పలివెల సతీష్ ,రాజేషు, కుందూరు ప్రేమ్ కుమార్, గంపల బాబురావు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి

రాజమహేంద్రవరం,

## కోడిపందాలపై దాడి నలుగురు అరెస్టు....!

ప్రజాభూమి ,రామచంద్రపురం.



గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందాలు ఆడుతున్న వారిపై దాడిచేసి దాడి చేసి నలుగురుని అరెస్టు చేశారు. ఈ మేరకు శుక్రవారంగొల్లపాలెం గ్రామంలో ధనలక్ష్మి పేటలో కోడి పందాలు ఆడుతున్నారని సమాచారం మేరకు గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ తన సిబ్బందితో వెల్లి వారిపై పై దాడి చేసారు .ఈదాడాలో4 గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారినుంచి 1520 రూపాయల నగదు, 1 కోడిపుంజు, 2 కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ తెలియజేశారు.

## గొల్లపాలెంలో సిసి టీవీ కెమెరాలు ఏర్పాటుకు నోటీసులు....!

ప్రజాభూమి ,రామచంద్రపురం.




కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఆదేశాల మేరకు కాజులూరు మండలం గొల్లపాలెంలో పలుచోట్ల సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయా యజమాన్యులకు నోటీసులు గొల్లపాలెం పోలీస్ అందజేశారు. ఈ మేరకు శుక్రవారం ఇటీవల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న తరుణంలో మందుజాగ్రత చర్యల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సేఫ్టీ ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్ 2013 సెక్షన్ 3 ప్రకారం స్కూల్స్, కాలేజీలు, బ్యాంక్స్, ఫైనాన్స్ కంపెనీలు, ఆయిల్ బంక్ లతోపిటు ఇతర వాణిజ్య సంస్థలకు చెందిన వారి పరిసరాలను మొత్తం కవర్ చేసేవిధంగా, అలాగే వారి యొక్క పరిసరాలను చేరుకోటానికి ఉపయోగించే రోడ్ మార్గం కూడా కవర్ అయ్యేలాగా తగినన్ని సిసిటీవి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ యజమానులకు నోటీసు ద్వారా తెలియజేసారు. దీంతో పలుచోట్ల ఆయా యాజమానులకు ఈ నోటీసులు అందజేసి సిసిటివీలు ఏర్పాటు ద్వారా కలిగే ప్రయోజనాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు.

## జర్నలిస్ట్ సలీం మరణం ఆత్మహత్యో..ప్రమాదమో కాదు..

### ఇది పక్కా ప్రణాళిక తో కూడిన హత్య...

### ఏ పి యు డబ్ల్యూ జె ప్రతినిధులు స్వాతి ప్రసాద్ దుర్గని అంజిబాబు ఆరోపణ.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

సలీం ను ఆయన ఉంపుడు గత్తె, ఆమె ప్రియుడు కలసి చంపేసి మృతదేహాన్ని సామర్లకోట కాలువ లో పడేసారన్న సందేహాలు సర్వత్రా ఉన్నాయి. సలీం ఆస్తుల బదలాయింపు నకు, ఈ హత్య కు సంబంధం ఉందని కుటుంబ సభ్యులు కూడా అనుమానిస్తున్నారు. సలీం వైఖరి తెలిసిన జర్నలిస్ట్ లు అందరూ ఆయనది హత్యే నని గట్టిగా విశ్వసిస్తున్నారు. ప్రాథమిక నిర్ధారణ మేరకు సలీం మరణాన్ని హత్య గా కేసు నమోదు చేసి వేగంగా దర్యాప్తు చేయాలని ఏ పి యు డబ్ల్యూ జె జర్నలిస్ట్ సంఘము తరుపున స్వాతి ప్రసాద్ దుర్గా అంజిబాబు లు డిమాండ్ చేసారు..ఆయనను హత్య చేసినట్లుగా అనుమానిస్తున్న ఉంపుడు గత్తె తో పాటు ఆమె ప్రియుణ్ణి కూడా అదుపు లోనికి తీసుకుని విచారించాలని వారు డిమాండ్చేశారు .సలీం ఆస్తుల అన్యాక్రాంతం బదలాయింపులకు సంబంధించి పూర్తి విచారణ జరిపి ఆయన ఆస్తుల్ని తిరిగి సొంత భార్యకు పిల్లలకు దాఖలు చేయాలని కోరుతున్నాము.సలీం హత్య పై సమగ్ర దర్యాప్తు కోసం జర్నలిస్ట్ సంఘాలు ఆందోళన కు సిద్ధమౌతున్నాయిని వారు స్పష్టం చేసారు.

## గాంధీజీ పై అఖిల భారత హిందూ మహాసభ అక్కసు తగదు!!

### పౌర హక్కుల సంఘం కన్వీనర్ సామాజికవేత్త దోస్తులపూడి రమణ రాజ్ డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

దేశం నుంచి గాంధీయిజం అంతరించిపోవాలని గాంధీకి ఇచ్చిన జాతిపిత పేరును ప్రభుత్వం తొలగించాలని అఖిల భారత హిందూ మహా సభ పేర్కొనడం గర్హనీయమైన విషయంగా పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. ఉత్తర ప్రదేశ్ లోని మేరట్ లో జనవరి30న హిందూ మహాసభ పేరిట జరిగిన దురదృష్టకర అజెండా దేశ ప్రగతికి ఎంత మాత్రం మంచి విధానం కాదన్నారు. మహాత్మా గాంధీని 1948 జనవరి 30న నాథూరాం గాడ్సే హత్య చేయగా 1949లో ఉరి తీసిన విషయం వాస్తవం కాగా అనుచిత పెడ ధోరణు లతో హిందూ పేరిట గాంధీజీ పట్ల ఉసురుపోసుకుంటున్న అఖిల భారత మహాసభ సభ్యులపై కేసులు నమోదు చేయాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు డిమాండ్ చేశారు. గాంధీ వర్ధంతి ని మిఠాయిలు పంచుకుని వేడుక చేయడం సిగ్గుచేటన్నారు. అంతర్జాతీయంగా భారత ప్రభుత్వానికి తలవంపులు తెచ్చే అప్రదిష్టగా పేర్కొన్నారు.

## కళ్యాణ మంటప నిర్మాణానికి భూమిపూజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని 11వ వార్డు మోడల్ కాలనీలో వెలసిన వ్యాసరాయ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణ నూతనంగా నిర్మించనున్న కళ్యాణ మంటపానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్ష మేరకు నూతనంగా శ్రీ సీతారాముల కళ్యాణమండపం నిర్మించాలని కమిటీ సభ్యులు అందరితో కలిసి నడుంబిగించడం జరిగిందన్నారు. ఈ మహాకార్యానికి భక్తులందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. పేద ప్రజల సౌకర్యార్థం కళ్యాణ మండపాన్ని మనమే నిర్మించుకుని, ప్రతి ఒక్కరూ లోక కళ్యాణం కోసం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్, బిజెపి హిందూపురం పట్టణ అధ్యక్షురాలు అంజలి, ప్రధాన అర్చకులు మహేష్, గురుస్వామి ప్రభాకర్ ఆచారి, కమిటీ సభ్యులు హనుమంతప్ప, మిల్లు నాగరాజు, మేస్త్రి వెంకటేష్, చంద్రశేఖర్, శ్రీనివాస్, నాగేంద్ర, శివప్ప, జగప్ప, మంజు తదితరులు పాల్గొన్నారు.



## యానిమేటర్ ఆర్పి లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**యూనియన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షురాలు ఎం శ్రీదేవి డిమాండ్**

**యానిమేటర్ల పై రాజకీయ వేధింపుల ఆపాలి**

**ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు**

**నగరంలో యానిమేటర్లు ప్రదర్శన**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యానిమేటర్ లందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని ఆ హామీను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలబెట్టు కోవాలని ఆంధ్రప్రదేశ్ యానిమేటర్లు ఆర్పీలు యూనియన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షురాలుఎం శ్రీదేవి డిమాండ్ చేశారు.శుక్రవారం ఉదయం స్థానిక అంబల్ల సూర్యారావుభవన్లో యానిమేటర్స్ ఆర్ పి లు యూనియన్ ఉమ్మడి జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది దీనికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ,తూర్పుగోదావరి జిల్లా , కాకినాడ జిల్లా ల నుండి యానిమేటర్లు ఆర్పీలు వందలాది మంది హాజరయ్యారు ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు ఎం శ్రీదేవి అధ్యక్షత వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, చిరు ఉద్యోగులు ఔట్సోర్సింగ్ కార్మికులు అందరూ కూటమి ప్రభుత్వం హామీలను నమ్మి ఓట్లు వేశారని ఆయన అన్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం చట్టం ద్వారా 26000 జీతం ఇవ్వాలని మధు డిమాండ్ చేశారు పెండింగ్లోవున్న జీతాలు ను వెంటనే మంజూరు చేయాలని మధు కోరారు కొన్ని ప్రాంతాల్లో నూతనంగా వచ్చిన కూటమి నాయకులు రాజకీయ వేధింపులు చేస్తున్నారని వాటిని వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్షురాలు ఎం శ్రీదేవి మాట్లాడుతూ అర్బన్ లో ఉన్న సంఘాలను రూరల్ లోకి మార్చాలని ఆమె కోరారు మూడు సంవత్సరాల కాలపరిమితి 64 జీవోను రద్దు చేయాలని శ్రీదేవి డిమాండ్ చేశారు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోశాధికారి ఆర్ వరలక్ష్మి కె కనక మాట్లాడుతూ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అర్హతను బట్టి ప్రమోషన్స్ సిసి పోస్టులు మంజూరు చేయాలన్నారు ఎన్ ఆర్ ఎల్ ఎం ద్వారా జీతాలు సొంత అకౌంట్లో వెయ్యాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశం నకి ముందు మున్సిపల్ స్టేడియం నుండి ప్రారంభమైన ప్రదర్శన కొబ్బరికాయ మార్కెట్ తాడితోట సెల్టన్ సెంటర్ మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు చేరుకుంది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ జట్ల లేబర్ యూనియన్ అధ్యక్షులు కుండ్రపు రాంబాబు సిపిఐ నగర కార్యదర్శి వి కొండలరావు మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పి లావణ్య ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి త్రిమూర్తులు నాగలక్ష్మి మనీ సిహెచ్ లలిత జి నాగజ్యోతి వీర వేణి మేడిశెట్టి లక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు.

## రాజమండ్రి ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల కు న్యాక్ B గ్రేడ్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




స్థానిక ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు జనవరి 23,24 తేదీలలో న్యాక్ టీం రావడం జరిగింది. ప్రొఫెసర్ అంజనా శర్మ, ప్రొఫెసర్ ఛాన్సలర్, విద్య నిలయం విశ్వవిద్యాలయం, మెంబర్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కుల్జిత్ కౌర్ ప్రొఫెసర్ గురు నానక్ దేవ్ విశ్వవిద్యాలయం అమ్రిత్సర్ , ప్రొఫెసర్ మనోహరం మావిలా ప్రొఫెసర్ యూనివర్సిటీ అఫ్ కాలికట్ ,మలప్పురం, వారు ప్రణాళిక బద్ధంగా అన్ని విషయాలను పరిశీలించారు. ఇంత క్రమశిక్షణ కలిగిన కళాశాలను చూడడం ఇదే మొదలు అని విద్యార్థినులను ఉపాధ్యాయులను మెచ్చుకున్నారు. "న్యాక్" లో "బి" గ్రేడు లభించిందని చైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి ప్రకటిస్తూ తమ హర్షం వ్యక్తం చేశారు. ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల లో ఎప్పుడూ ఉత్తీర్ణతా శాతం కూడా 100 శాతం వస్తుందని, బహుళ జాతి కంపెనీలలో ఒక్కొక్క విద్యార్థినీ ఏడు నుండి 13 ఉద్యోగాలు సాధించడమే గాక, ఎన్.ఎస్.ఎస్ .ద్వారా సమాజ సేవ తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ముందు ఉండడం యూత్ ఫెస్ట్ వంటి వాటిల్లో అత్యధిక బహుమతులు సంపాదించడం లో ఈ కళాశాల ముందున్నదని ఆయన తెలియజేశారు. న్యాక్ టీం (నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడియేషన్ కౌన్సిల్) సందర్శించి అత్యాధునిక ల్యాబ్ సౌకర్యాలు, ఉత్తమ బోధన్ అందించే సమర్థులైన ఉపాధ్యాయ వర్గం, ఎన్.ఎస్.ఎస్ లో ఆర్డీకి ప్రియార్డి కి, అడ్వెంచరస్ క్యాంప్స్ కి ఎంపిక యయిన వాళ్లు ఈ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలోని ఎక్కువగా ఉన్నారని ,ఆధారాలతో సహా చూసి వారు తమ సంతృప్తిని వ్యక్తం చేశారని, వారి పరిశీలనలో,తనిఖీల లో ఉపాధ్యాయ వర్గమంతా చక్కని టీచింగ్ డైరీలు, టీచింగ్ నోట్స్ లు, ప్రణాళిక బద్ధంగా రాసి ,లాబ్లో కూడా ఒక క్రమశిక్షణ ను పాటించి తీర్చిదిద్దడం అద్భుత విషయమని వారు తమ సంతృప్తిని వ్యక్తం చేశారని ప్రిన్సిపాల్ . తెలిపారు. కళాశాలలో లోని ,జిమ్, తదితర అంశాలు, చక్కని క్రమశిక్షణతో మార్చింగ్ చేస్తూ వచ్చిన విద్యార్థినులు, ఎన్.ఎస్.ఎస్ . క్లాప్స్ తో,ఎన్. ఎస్ . ఎస్. గీతం ప్రారంభంలో భరతనాట్యం కూచిపూడి నృత్యాలతో చేసిన ప్రార్థనా గీతాలు.అలరించాయి.వినోదానికి, విజ్ఞానానికి,ఆటలకు కావలసిన సరంజామా అంతా ఇక్కడ చూసి వారు విస్మయం చెందారు. అత్యాధునికమైన చక్కని సబ్జెక్టు ప్రకారంగా వున్న నిఘంటువులు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, సీడీలు, ప్రముఖుల పుస్తకాలు పోటీ పరీక్షలకు సంబంధించిన అనేక మ్యాగజైన్లు,, జనరల్ నాలెడ్జ్ ఎన్నో రకాల కవుల రచయితల ఆంగ్ల ,తెలుగు, హిందీ పుస్తకాలు, అనేక విలువైన గ్రంథాలను చూసి ఈ ఆదిత్య కళాశాలలు ఎందుకు ఒక వృక్షమై , ఎన్నో కళాశాలలను తమ అనుబంధ సంస్థలుగా రాష్ట్ర వ్యాప్తంగా స్థాపించి,ఎందరో ఉపాధ్యాయులకు, కళాశాలలో పనిచేసే అనేక వర్గాల సిబ్బందికి, జీవనో పాధి కల్పించి , ఎందరి పోషణకో ఎందుకు కారణమయిందో ఇప్పుడు తెలిసిందని వారు ప్రశంసించారు.

## జాతీయ స్థాయి హాకీ టోర్నమెంట్ నిర్వహణకి ప్రత్యేక కమిటీలు

### కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ముహన్ సగిలి




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



జాతీయ స్థాయి హాకీ టోర్నమెంట్ నిర్వహణకు ప్రత్యేక కమిటీలు %-% జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం వేదికగా ఫిబ్రవరి 15 నుండి 28వ తేదీ వరకూ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ ను విజయవంతంగా నిర్వహించేందుకు అంశాల వారీగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో పిబ్రవరి 15 నుండి 28 వరకూ స్థానిక డిఎస్ఏ స్టేడియంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే ప్రతిష్ఠాత్మకమైన టోర్నమెంట్ ను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయా అంశాల వారీగా వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసామన్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన , జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, సిపిఓ, డిఎస్డిఓలు సభ్యులుగా ఏర్పాటు చేసిన ఆర్గనైజింగ్ కమిటీ, వివిధ ఉప కమిటీల సహకారంతో టోర్నమెంట్ నిర్వహణ అన్ని అంశాలను పర్యవేక్షిస్తుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ చైర్మన్ గా ఆర్డిఓ,కాకినాడ, ఎడిసి-కెఎంసి, జిల్లా ఉపాధి అధికారి, డిటిసి సభ్యులుగా లాజిస్టిక్ కమిటీ పనిచేస్తుందన్నారు. అలాగే డిటిసి నేతృత్వంలో ట్రాన్స్ పోర్ట్, రిసెప్షన్ కమిటీ క్రీడాకారులకు స్వాగతం, రవాణా, బస సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. డిడి-గ్రౌండ్ వాటర్ నేతృత్వంలో రిజిస్ట్రేషన్ కమిటీ పాల్గొనేందుకు వచ్చిన టీముల రిజిస్టన్ ప్రక్రియ నిర్వహించి వారికి అవసరమైన ఏర్పాట్ల కోసం మిగిలిన సబ్ కమిటీలకు సూచించాలన్నారు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్-డియం నేతృత్వంలో ఫుట్ కమిటీ క్రీడాకారులకు ఆహర ఏర్పాట్లను, కాకినాడ ఆర్డిఓ నేతృత్వంలోని అకామిడేషన్ కమిటీ క్రీడాకారులకు బస ఏర్పాట్లను, ఏపిసి-సమగ్రశిక్ష నేతృత్వంలో టెక్నికల్ కమిటీ పోటీల నిర్వహణకు సంబంధించిన సాంకేతిక అంశాలను, డిఎంహెచ్ఓ నేతృత్వంలోని మెడికల్ కమిటీ కీడాకారులకు ప్రథమ చికిత్స, ఆంబులెన్స్ సేవలను నిర్వహించాలని ఆదేశించారు. కాకినాడ మున్సిపల్ కమీషన్ సహకారంతో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నేతృత్వంలో వెన్యూ అండ్ సరౌండింగ్స్ ప్రిపరేషన్ కమిటీ క్రీడాప్రాంగణాన్ని శోభాయమానంగాను, పరిశుభ్రంగాను తీర్చిదిద్దాలని సూచించారు. క్రీడాకారులకు ట్రోఫీలు, బహుమతుల పంపిణీ కార్యక్రమాలను పెద్దాపురం-ఆర్డిఓ నేతృత్వంలో సెరిమోనియల్ కమిటీ, క్రీడా పోటీలకు సంబంధించిన సమాచారంపై నిర్వహణకు ముందు, పోటీల తేదీలలోను మీడియా ద్వారా ప్రాంతీయ, జాతీయ స్థాయిలో విస్తృత ప్రచారాన్ని డిపిఆర్ఓ నేతృత్వంలో ప్రెస్ అండ్ మీడియా కమిటీ నిర్వహించాలని ఆదేశించారు. అలాగే జిల్లా హాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ అధికారి నేతృత్వంలో పబ్లిసిటీ కమిటీ, డిఈఓ నేతృత్వంలో కల్చరల్ ప్రోగ్రామ్స్ కమిటీ ఆయా అంశాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన నిధులు, నిధులు సమకూర్చేందుకు సంసిద్ధత తెలిపిన స్పాన్సర్ సంస్థలు తదితర అంశాలపై కొత్తగా ఏర్పాటుచేసిన కమిటీలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, డిఎస్డిఓ బి.శ్రీనివాస కుమార్, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, ఆర్డిఓలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, ఆర్.అండ్.బి ఎస్ఈ జె.కాంతు, డిఎంహెచ్ఓ నరశింహనాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ కాకినాడే లక్ష్యంగా

**కాకినాడ నగరంలో కమిషనర్ భావన పర్యటనల**

**నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు**

**పరిశీలించిన నగరపాలక సంస్థ కమిషనర్ భావన**

**ప్రజాసమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తూ..**

ప్రజా ప్రతినిధి కాకినాడ



కాకినాడ నగరపాలక కమిషనర్ భావన ఐఏఎస్ శుక్రవారం తెల్లవారుజాము నుంచి కాకినాడలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ ఎలా జరుగుతుందనే విషయంపై కమిషనర్ దృష్టిసారించారు. దీనిలో భాగంగా నగరంలోని జీజీహెచ్ ఏరియా రోడ్డు, కాకినాడ అర్బన్ తహసీల్దార్ కార్యాలయం వీధి, మెయిన్రోడ్డు, దేవాలయం వీధిలో పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ భావన పరిశీలించారు. చెత్త సేకరణ, తరలింపు, వాహనాల పనితీరును గమనించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం అక్కడి నుంచి 14వ సర్కిల్ కరణంగారి సెంటర్, కృష్ణుడి గుడి వీధి, విశాల్మార్ట్ ఏరియాలో పర్యటించారు. ఇక్కడ చెత్తను ఇష్టానుసారంగా పడేస్తున్న మద్యం దుకాణదారుడికి ఫైన్ వేయాలని ఆదేశించారు. డస్ట్బిన్లలో మాత్రమే చెత్త వేయాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

శనివారం, ఫిబ్రవరి1, 2025
Saturday, February 1, 2025
ప్రజాభూమి
వైఎస్సార్ జిల్లా

## బీసీ రాయితీ రుణాల దరఖాస్తు గడువు 7 వ తేదీ వరకు పెంపు

ప్రజాభూమి పోరుమామిళ్ల:

ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకు లింకేజ్ తో బీసీ, ఈబీసీ లకు రాయితీ రుణాల దరఖాస్తు గడువును ప్రభుత్వం ఈ నెల 7వ తేదీ వరకు గడువు పెంచినట్లు ఎంపీడీవో రమణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వెనుక బడిన కులాల్లోని ఏ,బి,డి,ఇ వర్గాలు, ఈబీసీ వర్గాలు రుణ సౌకర్యం పొందేందుకు అర్హులని, వీరు వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ. 2 లక్షలు, రూ.3లక్షలు, రూ. 5లక్షలను బ్యాంక్ లింకేజి తో రుణాలు పొందవచ్చుని, వారికి వరుసగా రూ .75000, రూ.125000, రూ.200000 రాయితీ అందుతుందన్నారు. జనరిక్ మెడికల్ షాప్ దరఖాస్తుకు రూ. 8 లక్షలు రుణ సౌకర్యం ఉండగా, అందులో 50 శాతం రాయితీ ఉంటుందని చెప్పారు. ఓ బి ఎం ఎం ఎస్ సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనవచ్చునీ, ఇతర వివరాలు సైతం సైట్ లో ఉన్నాయన్నారు.. దరఖాస్తు చేసుకునే వారు క్యాస్ట్ సర్టిఫికెట్, సి బి సి సర్టిఫికెట్ తప్పనిసరిగా కావాలని ఆయన్ తెలిపారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

### - వ్యాధిని ముందే గుర్తించి చికిత్స పొందితే నివారించవచ్చు
### - పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ లక్ష్మీప్రియా



ప్రజాభూమి, వేంపల్లె

కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ లక్ష్మీప్రియా సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని అలిరెడ్డిపల్లి గ్రామంలో కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి సాధారణమైనదని, మైకో బ్యాక్టీరియం లేప్రే బ్యాక్టీరియా వల్ల కుష్టు వ్యాధి వ్యాపిస్తుందన్నారు. ఈ వ్యాధిని ముందే గుర్తించి చికిత్స పొందితే నివారించవచ్చున్నారు. దీనికి సంబంధించి మందులు ప్రభుత్వ ఆసుపత్రి, ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా లభిస్తాయని తెలిపారు. అలాగే హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చలు, చెవులు, వీపు, యదపై బొడిపెలు, కనుబొమ్మ, కనురెప్ప వెంట్రుకలు రాలడం, ముక్కు దిబ్బడ, ముక్కు నుంచి రక్తం కారడం, కాళ్లు చేతుల్లో తిమ్మిర్లు, అరచేతి, అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం తదితర అంశాలు ఈ వ్యాధి లక్షణాలుగా గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట సుబ్బయ్య, నీటి సంఘం అధ్యక్షుడు పీరు సాహెబ్, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు వెంకటలక్ష్మి, అంకయ్య, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, టిడిపి నాయకుడు బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## జాతీయస్థాయి తైక్వాండోలో పోరుమామిళ్ళ క్రీడాకారులకు పతకాలు



ప్రజాభూమి పోరుమామిళ్ల:

హైదరాబాద్ కోట్ల విజయ భాస్కర రెడ్డి ఇండోర్ స్టేడియం నందు 28.29.మరియు 30 వ తేదీ లలో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో చాంపియన్షిప్ లో పోరుమామిళ్ళ కు చెందిన బి.సాయి ప్రీతి సీనియర్స్ విభాగంలో రజత పతకం యస్. అబ్దుల్ అజీజ్ కాడేట్ విభాగంలో కాంస్య పతకం సాదించినారు అని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపినారు ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా టైక్వాండో ఇండియా ప్రెసిడెంట్ ఫైరోజ్ అహ్మద్ ఇండియా సెక్రెటరీ ప్రభాస్ శర్మ ఇండియా ట్రెజర్ అచ్యుత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ టైక్వాండో సెక్రెటరీ వేణుగోపాలరావు పాల్గొన్నారు క్రీడా కారులకు కడప జిల్లా ప్రసిడెంట్ శివశంకర్ రెడ్డి అభినందించారుఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల కోచులు ఉస్మాన్ ఆంజనేయులు మరియు గోవర్ధన్ పాల్గొన్నారు అని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు

## ఉత్తమ సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలి

### - మానవత చైర్మన్ బి.చక్రపాణిరెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

ఉత్తమ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ చైర్మన్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరుకు చెందిన మేడా వెంకట వీరబ్రహ్మాం మానవత సంస్థకు బాడీ ఫ్రీజర్ ని విరాళంగా అందజేశారు. శుక్రవారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణంలో మానవత కుటుంబ సభ్యుల మధ్య బాడీ ఫ్రీజర్ ని ప్రారంభించారు. అనంతరం చైర్మన్ చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా మానవత ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అడిగిన వెంటనే స్పందించి దాత వీరబ్రహ్మాం తన మేనమామ కె.నరసింహులు జ్ఞాపకార్థం బాడీ ఫ్రీజర్ ని అందజేసినట్లు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొని, సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవత సహాయ చైర్మన్ కావలి క్రిష్ణతేజ, అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రావణ్, ఉపాధ్యక్షుడు యోగేశ్వరబాబు, కుటుంబ సభ్యులు చల్లా బాలాజీ, రంగారెడ్డి, రంగయ్య, రాజారాం, మధు, అరుణ్, గంగయ్య, గోపి, సుభాష్, సురేంద్ర, చెంద్రాయుడు, రామాంజనేయరెడ్డి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిఆత్మర్పణ దినోత్సవం



ప్రజాభూమి పోరుమామిళ్ల:

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవ సందర్భంగా శుక్రవారం పోరుమామిళ్ల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి శాలయందు అమ్మవారిని ఉత్సవ విగ్రహాన్ని పట్టుకొని ఆలయ ప్రధాన అర్చకులు అనంతబొట్ల కౌశిక్ శర్మ మరియు నగరంలో ఉన్న భక్తులు గుండ ప్రవేశం చేయడం జరిగినది. తెల్లవారుజాము నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయడం జరిగింది.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను అరికట్టాలి

ప్రజాభూమి, పులివెందుల



ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలను అరికట్టాలి అని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ట్రాఫిక్ సిఐ హాజివల్లి లు అన్నారు . శుక్రవారం 36వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ లో రోడ్డు నియమాలకు సంబంధించిన పోస్టర్లను గోడలకు అతికించి డ్రైవర్లకు, సిబ్బందికి రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అది వేగం కూడా చాలా ప్రమాదకరమన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి వాహనాలు నడపలన్నారు.మద్యం సేవించి వాహ నాల నడపకూడదు అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్ స్టేషన్,బస్టాండు ప్రధాన కూడల్లు ట్రాఫిక్ సంబంధించిన పోస్టర్లను గోడలకు అతికించి భద్రతా నియమాలపై అవగాహన కల్పించామన్నా రు. ఈ కార్యలయంలో ఆర్టీసీ డిఎం రామకృష్ణ, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో ఇచ్చిన అప్లికేషన్లకు ఎంక్వైరీ చేయాలని సీపీఐ డిమాండ్

### ఇంటి పట్టాలు, సాగు భూమి కోసం ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించండి సీపీఐ

ప్రజాభూమి పోరుమామిళ్ల:



కలసపాడు మండలంలో ఇంటి పట్టాలు, సాగు భూమి కిఅర్హులైన ప్రతి ఒక్కరికి మూడు సెంట్లు,ఇంటి పట్టాలు, రెండు ఎకరాలు సాగు భూమి కోసం ఇచ్చిన దర ఖాస్తులను సచవాలయాల ద్వారా తోరగా పరిశీలించి అర్హుల జాబితా తేల్చాలని , భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కలసపాడు మండల కార్యదర్శి సునీల్ , మండల నాయకులు నారాయణ, భాషలు తహసిల్దార్ మధుర వాణికి వినతి పత్రం అందించడం జరిగింది .ఈ సంద ర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ గత నెలలో సిపిఐ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చెప్పిన వాగ్దానాన్ని నెరవేర్చాలని, గ్రామీణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, అర్హులైన వారికి సాగుభూమి ఇస్తానని చెప్పిన మాట నిలబెట్టు కోవాలని అన్ని సచివాలయ కేంద్రాల్లో 300 అప్లికేషన్లు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్హులైన వారికి ఇంటి పట్టాల కోసం జాబితాను సిద్ధం చేయమని పత్రికా ప్రకటన చేసినప్పటికీ కింది స్థాయిలోని అధికారులు మేమిచ్చిన అప్లికేషన్లు ఎంక్వైరీ చేసి అర్హత కలిగిన వారికి పేర్లు లిస్ట్ ఉన్నత అధికారులకు పంపేందుకు సిద్ధం చేయాలని వారు కోరారు అలాగే ఇంటి స్థలాలు ఇచ్చేటప్పుడు రెవెన్యూ అధికారులు పట్టణానికి అనువుగా ఉండు స్థలాలు కేటాయించాలని కలసపాడుకు చెన్నుపల్లి రోడ్డు, పోరుమామిళ్ళ, పుల్లారెడ్డి పల్లె, ముసల్ రెడ్డి పల్లె వెళ్ళు మార్గమధ్యలో ఇంటి పట్టాలిస్తే ప్రజలు అణువుగా ఉంటుందని ఆ విధమైన చర్యలు రెవెన్యూ అధికారులు చేపట్టాలని కోరారు లేని పక్షంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టి పేదవాడికి ఇంటి పట్టా దక్కేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు.

## క్యాన్సర్ నివారణపై అవగాహన

ప్రజా భూమి, వేంపల్లె



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్ వ్యాధి నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణకు పరిష్కార అంశం మీద పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి సదస్సు నిర్వహించారు. శారీరక శ్రమ లేకపోవడం, ప్లాస్టిక్ వస్తువుల వాడకం, రసాయన ఎరువుల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. క్యాన్సర్ లక్షణాలు గుర్తించడం, నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, స్క్రీనింగ్ పద్ధతులు వంటి విషయాలను వెల్లడిం చారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ యోగాం జనేయులు, వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ అధికారులు ఓబుల్ రెడ్డి, మల్లేశ్వ రమ్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఆత్మార్పణ దినోత్సవం- మహామంగళ హారతి విశేష పూజలు

### - భక్తులకు అన్నదానం, తీర్థ ప్రసాదాలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వాసవిమాత ఆత్మార్పణ దీనోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. శుక్రవారం అర్చకుడు ప్రసాద్ శర్మ వాసవిమాతకు పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహామంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చరణతో రాయవరం సురేంద్ర దంపతులు చండీహోమం చేశారు. అలాగే 15 మంది కన్యక మహిళలకు మంగళ స్నానాలు చేయించి తాంబూలం అందజేశారు. అనంతరం వాసవిమాతకు ఒడిబియ్యం పెట్టారు. మహిళలు అగ్నిగుండం ప్రవేశం చేసి తమ భక్తిని చాటుకున్నారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, కామిశెట్టి ప్రవీణ్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గౌనుగుంట్ల హరికృష్ణ, అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్, మహిళా మండలి అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గరుడ లాడ్జి ని ప్రారంభించిన ఒంటిమిట్ట సి.ఐ బాబు

ప్రజా భూమి ఒంటిమిట్ట:





ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి శాశ్వత వివాహ వేదిక సమీపంలో, రెండవ గేటు ఎదురుగా జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మించిన గరుడ లాడ్జి ని వేద మంత్రాల నడుమ ఒంటిమిట్ట సిఐ బాబు శుక్రవారం ప్రారంభించారు. కోదండ రామ స్వామి దేవాలయం మరియు కళ్యాణ వేదిక సమీపంలోనే ఉండడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని సీ ఐ బాబు అన్నారు. నిర్వాహకులు హరి నారాయణ, సురేష్ మాట్లాడుతూ పది గదులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 24 గంటలు యాత్రికులకు, భక్తులకు అందుబాటులో ఉంటామని అన్నారు. నిర్వహణలో ఎవరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట చెరువు నీటి సంఘం అధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డి, మేకపాటి నంద కిషోర్ రెడ్డి, భాజపా అధ్యక్షుడు రుద్రరాజు భానుప్రకాష్ రాజు, గరుడ లాడ్జ్ ఓనర్ షేక్ కరీముల్లా, జబీవుల్లా, కుమారులు,షేక్ మహమ్మద్ హాఫీజ్ , షేక్ సైఫుల్లా, శివాలయం ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య, సీనియర్ జర్నలిస్ట్ మౌలాలి, ముస్తఫా,కత్తి చంద్ర, జాకీర్ హుస్సేన్ బిజెపి అధ్యక్షుడు శివరాజు బాలరాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ చిన్నారులకు అతిథి భోజనం



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక మెయిన్ బజార్ లోని భవిత సెంటర్లో ఉన్న దివ్యాంగ చిన్నారులకు అతిథి భోజనం ఏర్పాటు చేసినట్లు ఐఇఆర్టి యశోద తెలిపారు. శుక్రవారం డాక్టర్ తాజుద్దీన్ పుట్టినరోజు సందర్భంగా సతీమణి డాక్టర్ షాహీన్ అతిథి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులకు ఎటువంటి సహాయ సహకారాలకైన తమ వంతు బాధ్యతగా ముందుకు ఉంటామని తెలియజేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఐఈఆర్టీలు యశోద, సుజాత చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అతిథి భోజనం ఏర్పాటు చేసిన వారిని శుభాకాంక్షలు తెలుపుతూ ఎంఈఓ అభినందించారు. కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు జాఫర్ సాదిక్ , స్టాలిన్ ఐజాక్, సఫ, కేర్ టేకర్ సుజాత, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## వర్రా రవీంద్రారెడ్డి కేసు పులివెందులకు బదిలీ

ప్రజాభూమి, పులివెందుల

గతంలో వర్రా రవీంద్రారెడ్డిపై హైదరాబాద్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసును పులివెందుల పోలీస్ స్టేషన్కు బదిలీ అయిందని అర్బన్ సీఐ నరసింహులు తెలిపారు ఈ సందర్భంగా అర్బన్ సీఐ మాట్లాడుతూ వైఎస్ వివేకా కూతురు సునీత తమపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు చేశారని, 2024 ఫిబ్రవరి 1 వ తేదీన హైదరాబాద్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో వర్రా రవీంద్రా రెడ్డిపై కేసు పెట్టారన్నారు. ఈ కేసును పులివెందుల కు బదిలీ అయిందని ఆయన తెలిపారు ఈ కేసు పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## బెల్జియం వేపర్స్ కో ఫ్రాంచైజీ ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



కె.సి.ఎంటర్ ప్రైజెస్ తరపున స్థానిక టిబి రోడ్డు లో నిర్వాహకులు చంద్ర సుమంత్, కృష్ణ రేవంత్ ఏర్పాటు చేసిన బెల్జియం వేపర్స్ కో దుకాణాన్ని శుక్రవారం ఎమ్మెల్యే నంద్యాల వ ర ద రా జు ల రె డ్డి ప్రారంభించారు. అనంతరం ఫ్రాంచైజీ మొత్తాన్ని పరిశీలించారు. షాప్ లో లభ్యమయ్యే వేఫర్స్ వెరైటీ లను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వాహకులు చంద్ర సుమంత్, కృష్ణ రేవంత్ మాట్లాడుతూ కె.సి.ఎంటర్ ప్రైజెస్ తరపున తాము ప్రొద్దుటూరు లో ఈ బెల్జియం వేపర్స్ కో దుకాణాన్ని ఏర్పాటు చేశామని, ఇండియాలో ముంబై ఈ ఫ్రాంచైజీ కి హెడ్ క్వార్టర్స్ అని తెలిపారు. ప్రొద్దుటూరు వాసులకు చాక్లెట్ వేపర్స్ ఫ్లేవర్ ను తామే పరిచయం చేయబోతున్నట్లు వివరించారు. ప్రొద్దుటూరు ప్రజలు ఈ నూతన చాక్లెట్ ఫ్లేవర్ ను రుచి చూడాలని తెలిపారు.

## వైభవంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపర మేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవం గా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిపూర్ణ కలశంతో స్వాగతం పలికారు. అనంతరం వాసవి మాత ఆత్మార్పణ హోమగుండం ప్రారంబించారు. అనంతరం అమ్మవారికి అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరగుప్తా తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఇరువురి మృతదేహాలకు అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్ ను ఫోన్ ద్వారా సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ ప్రెసిడెంట్ అహ్మద్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ మునెంద్ర, నరసింహ, గౌస్ బాషా, నరేంద్ర మరియు కృప అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు శ్రీరామ్, రమేష్, సురేష్, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కె.ఎస్.ఎన్ మహిళ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాభూమి, అనంతపురం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఎంప్లాయిమెంట్ మరియు సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని కె.ఎస్.ఎన్ మహిళ డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా జాబ్ మేళా శుక్రవారం నిర్వహించటం జరిగింది. ఈ జాబ్ మేళాకి 5 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాకు సుమారు 95 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, అందులో 48 మంది వివిధ కంపెనీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ జాబ్ మేళ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.సి.సత్యలత, జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి పి.వి.ప్రతాప రెడ్డి, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కళ్యాణి, కళాశాల ప్లేసెమెంట్ ఆఫీసర్ బి.అనురాధ, ప్లేస్మెంట్ ఆఫీసర్స్ నారాయణ స్వామి, మహేష్, నైపుణ్యాభివృద్ధి సిబ్బంది మరియు సీడాప్ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులకు సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

## పి కొత్తపల్లిలో ఎన్టీఆర్ ఆరోగ్య సేవలు

### 100 మంది రోగులకు వైద్య పరీక్షలు

ప్రజా భూమి , లేపాక్షి



మండల పరిధిలోని పి కొత్తపల్లి గ్రామంలో ఎన్టీఆర్ ఆరోగ్య రథం వైద్య సేవలు నిర్వహించారు. హిందూ పురం శాసనసభ్యులు నంద మూరి బాలకృష్ణ నియోజక వర్గ నిరుపేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న దృఢ సంకల్పంతో దాదాపు 50 లక్షల రూపాయలు వెచ్చించి ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య సేవలను తీసుకువచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే దాదాపు అన్ని గ్రామాల్లోనూ వైద్య సేవలు అందించారు. అందులో భాగంగా శుక్రవారం పి .కొత్తపల్లి గ్రామంలో ఎన్టీఆర్ ఆరోగ్య రథం వైద్య సేవలను ప్రజలకు అందించారు. వందమందికి పైగా రోగులను పరీక్షించారు. పలువురికి వివిధ వైద్య పరీక్షలను కూడా నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జయ కృష్ణారెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిగ్రస్తుడికి వీరభద్రాలయ చైర్మన్ 42 వేలు మందులు పంపిణీ

ప్రజా భూమి ,లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి లోని ఎస్సీ కాలనీకి చెందిన నరసింహ మూర్తి అనే క్యాన్సర్ వ్యాది గ్రస్తుడికి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ 42 వేల రూపాయలు విలువ చేసే మందు లను అందజేశారు. నరసింహ మూర్తికి గతంలో గుండెకు శస్త్ర చికిత్స జరిగింది. అయితే ఇటీవల అతనికి ఎముకలకు సంబంధించిన క్యాన్సర్ వ్యాధి ఉన్నట్లు పరీక్షల్లో బయటపడింది. దీంతో వైద్య చికిత్సల నిమిత్తం ఆర్థిక సహకార అందించాలని దాతలను ఆశ్రయించారు. అందులో భాగంగా లేపాక్షి మండల కన్వీనర్ జయప్ప విషయాన్ని వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన చైర్మన్ 42 వేల రూపాయల విలువైన మందులను శుక్రవారం క్యాన్సర్ బాధితుడు నరసింహామూర్తికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఆనంద్ కుమార్, టిడిపి నాయకులు దుర్గా నవీన్ పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలందరూ బడిల్లోనే ఉండాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



బడి ఈడు పిల్లలందరూ బడుల్లోనే ఉండాలని మాజీ ప్రభుత్వ న్యాయవాది సుదర్శన్, న్యాయవాదులు కళావతి, సంతోషి కుమారి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బాలికా సదనంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లల విద్యాభివృద్ధి కోసం ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ చక్కగా చదువుకోవాలన్నారు. 14 సంవత్సరాల వరకు భారత రాజ్యాంగం సైతం నిర్బంధ విద్యను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్య నేర్చుకోవడం వల్ల సమాజంలో ప్రత్యేక గౌరవం లభిస్తుందన్నారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైందని బాగా చదువుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. తల్లితండ్రులు తమకు ఎన్ని కష్టాలు ఉన్నా పిల్లల విద్యాభ్యాసం పట్ల నిర్లక్ష్యం చేయకుండా విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ పనుల్లోకి పంపకుండా పాఠశాలల్లో చేర్పించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. భాగంగా విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలికాసదనం ఇంచార్జ్ రహమతీయ, లైజనింగ్ అధికారి శ్రీనివాసులు, లోక్ అదాలత్ శారద తదితరులు పాల్గొన్నారు.

## కంచి సముద్రం ఎస్సీ కాలనీలో సీసీ రహదారి నిర్మాణానికి భూమి పూజ

ప్రజాభూమి, లేపాక్షి



మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామంలో ఎస్సీ కాలనీలో శుక్రవారం 10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రహదారి నిర్మాణానికి సర్పంచ్ గంగ లక్ష్మమ్మ, టిడిపి నేత నాగలింగారెడ్డి భూమి పూజ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా కంచి సముద్రం గ్రామానికి సిసి రహదారి నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు మంజూరు అయ్యింది. ఈ నేపథ్యంలో సర్పంచ్ నేతృత్వంలో టిడిపి నాయకులు సీసీ రహదారి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధించిన రోజునే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని భావించిన ముఖ్యమంత్రి గ్రామీణ ప్రాంతాల్లో రహ దారుల అభివృద్ధికి ప్రతిమ స్థానం ఇవ్వడం జరిగింది అన్నారు. కంచి సముద్రంలో ఎస్సీ కాలనీలో రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు బయన్నపల్లి రవి, ఆదినారాయణ రెడ్డి, శనివారమప్ప, ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాలు చాలా విలువైనవి.. వారిని కాపాడే బాధ్యత మనందరిపై ఉంది

**బ్లాక్ స్పాట్ కు సంబంధించిన పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

ప్రజా భూమి బ్యూరో, అనంతపురం



ప్రజల జీవితాలు చాలా విలువైనవని, వారిని కాపాడే బాధ్యత మనందరిపై ఉన్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్డిటి స్టేడియం వద్ద గల వంతెనకు మర మ్మత్తు కార్యక్రమాలు త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతపురం ఆర్టీసీ రీజినల్ పరిధిలో 803 డ్రైవర్లు ఉన్నారని, వారిలో గత మాసంలో 296 మందికి నైపుణ్యంపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఆర్టీసీ ప్రతి 6 నెలలకోసారి రోడ్డు భద్రతకు సంబంధించి ఆర్టీసీ కి వృత్తిపరమైన శిక్షకులు, కన్సల్టెంట్లు అయిన మహమ్మద్ హనీఫ్, రావుతో ప్రమాదానికి గురయ్యే డ్రైవర్లు మరియు సుదూర డ్రైవర్లకు శిక్షణను ఇవ్వడం జరుగుతున్నదని ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ తెలిపారు. ఇంకనూ శిక్షణ ఇవ్వవలసిన వారికి కూడా శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి సర్టిఫికెట్లు జారీ చేయాలని, ఆర్టీసీ వాహనం ద్వారా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని రీజనల్ మేనేజర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 3 తేదీన ఉదయం 9.30 గంటలకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. అనంతపురం నగరంలో 206 సీసీ కెమెరాల ఏర్పాటుకు సంబంధించిన టెండర్లను పూర్తి చేసి ఫిబ్రవరి 15 నాటికి ఇన్స్టాలేషన్ పూర్తి చేయాలని, లేనిపక్షంలో మీపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతపురం అర్బన్, అనంతపురం రూరల్, గుంతకల్, కళ్యాణదుర్గం, తాడిపత్రి పట్టణ, మండలాల పరిధిలోని 37 ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని, ఈ బ్లాక్ స్పాట్లలో లైటింగ్, హైమాక్స్ లైట్స్, బోర్డ్, ఇనుప గ్రిల్స్, బోర్డ్, సిగ్నల్ లాంటివి, సైన్ బోర్డులను 15 రోజుల లోపల పూర్తి చేయాలని, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం డ్రోన్ ద్వారా ఫోటో చిత్రీకరణ చేసి బ్లాక్ స్పాట్లలో గుర్తించి వివిధ కార్యక్రమాలను చేపట్టినందుకు అభినందించారు. ఈ రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలకు సంబంధించి నిధుల కొరత ఉంటే తనతో చర్చించి, నివేదికలు తయారుచేసి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం డ్రోన్ ద్వారా ఫోటో చిత్రీకరణ చేసి బ్లాక్ స్పాట్లలో గుర్తించి వివిధ కార్యక్రమాలను చేపట్టినందుకు అభినందించారు. ఇప్పుడు గుర్తించిన 37 బ్లాక్ స్పాట్లను పూర్తి చేసి తర్వాత జరగబోయే సమావేశంలో ఫోటో ద్వారా చూపించాలని, ప్రతిరోజు దీనిని పర్యవేక్షించాలని డిటిసిని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఇలియాస్ భాష, డి.ఎస్.పి శ్రీనివాసరావు, డిటిసి వీర్రాజు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరిం టెండెంట్ డా.వెంకటేశ్వరరావు, నగరపాలక సంస్థ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ రెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్.అండ్.బి ఈఈ, నేషనల్ హైవే అధికారులు, ఆర్ డి టి కోఆర్డినేటర్, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు, పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**-పాలు, గుడ్లు, పౌష్టికాహారాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**

**-ఎక్కడా నిర్లక్ష్యం వహించవద్దన్న ఎమ్మెల్యే సునీత**

ప్రజాభూమి, రాప్తాడు :



మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. శు క్రవారం మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న నేపథ్యంలో ఆమె రాప్తాడులోని అంగన్వాడీ కేంద్రానికి వెళ్లారు. అక్కడ పిల్లలు ఎంత మంది ఉన్నారు.. ఎంత మంది హాజరయ్యారన్నది ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రం పరిధి లో గర్భిణీలు, బాలింతలు ఎంత మంది ఉన్నారు.. వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాలు, గుడ్లు, పౌష్టికాహారం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందాల్సినవి క్రమం తప్పకుండా అందించాలన్నారు. ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. బాలింతలు, గర్భిణీలు



తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ కార్యక్రమం లో మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మవరపు మురళి, కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచ్ సాకే తిరుపాల్ , గోను పట్ల శీన,తలారి శివ దండు నరేంద్ర , జూటూరు రామకృష్ణ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ విజయవంతం

**-బంద్‌లో పాల్గొన్న విద్యార్థి సంఘాల నాయకులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అనంతపురం సోమలదొడ్డి దగ్గర ఉన్న నారాయణ బాయ్స్ హాస్టల్ క్యాంపస్ లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి టీ.చరణ్ మూడవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డ విషయం విదితమే. ఇందుకు నిరసనగా శుక్రవారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ తదితర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ముందస్తు సమాచారం ఉండడంతో పలు పాఠశాలల యాజమాన్యాలు సెలవు ప్రకటించాయి. విద్యా సంస్థలు నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న విద్యార్థు సంఘాల నాయకులు ఆయా విద్యా సంస్థల వద్దకు వెళ్లి బంద్ చేయించాయి. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు బాబావలి, చంద్రశేఖర్ రెడ్డి, కదిరిష్, చంద్రశేఖర్ రెడ్డి శివకుమార్, మనోజ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థి మరణం పై సమగ్రమైన విచారణ చేయాలని, నారాయణ కళాశాలను సీజ్ చేయాలని మంత్రి నారాయణను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దీనికి తోడు విద్యార్థులపై నారాయణ కళాశాలలో ఫీజుల వేధింపులు ఆపాలని గత వారం రోజుల నుంచి అనేక రూపాలలో పోరాటాలు జరుగు తున్నా పోలీస్, విద్యాశాఖ అధికారులు నారాయణ కళాశాల సీజ్ చేయక పోవడం, కేసు నమోదు చేయక పోవడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఈ సంఘటనపై విచారణ కమిటీ ఏర్పాటు చేసి నారాయణ కళాశాలను సీజ్ చేయాలని, అదేవిధంగా నారాయణ కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు లిఖిత్, నరసింహమూర్తి, దివాకర్ రెడ్డి, సల్మాన్, సందీప్, పవన్, అఫ్రిద్, వెంకటేష్ , ఇనాం, గోపి, నూర్, భరత్, ఆమోన్, నరేంద్ర, చరణ్ నితిన్, హరీష్, ముక్తదీర్, వలీసాబ్ సాకీబ్ పాల్గొన్నారు.

## రహదారి భద్రతా నియమాలు విధిగా పాటించాలి

**-సహాయ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ ఉదయనాయుడు**

పజాభూమి, హిందూపురం టౌన్



ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా రవాణాశాఖ కార్యాలయం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ ఉదయ్ నాయుడు సూచించారు. శుక్రవారంస్థానిక ఎన్ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రహదారి భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిబంధనల ప్రకారం, చోదకులు 18 సంవత్సరాలు నిండి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. వెంకటేసులు మాట్లాడుతూ, సెల్ ఫోన్ మాట్లాడుతూ అజాగ్రత్తతో ద్విచక్ర వాహనం నడపడం వల్ల ప్రమాదాల బారినపడి తల్లిదండ్రులకు శోకం మిగిలే పరిస్థితి వస్తుందన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజల ప్రాణాలను కాపాడడంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తూ సేవలు అందిస్తున్న రవాణా శాఖ అధికారి ఉదయ నాయుడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, అధ్యా పకులు, సీనియర్ అసిస్టెంట్ బి నరసింహులు, రవాణా శాఖ సిబ్బంది రవీంద్రారెడ్డి, విజయభాస్కర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి

**-ప్రభుత్వాసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల నిరసన**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



జిల్లాస్థాయి హోదా కలిగిన హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆసుపత్రి లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత 16 సంవత్సరాల నుండి ప్రభుత్వాసుపత్రిలో పారిశుద్ధ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. అయితే వీరికి ఇప్పటికీ కేవలం రూ. 15 వేల వేతనం మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఆసుపత్రిలో 35 నుండి 40 మంది చేయాల్సిన పనిని కేవలం 24 మందితోనే చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పని భారం ఎక్కువై కార్మికులు అనేక సందర్భాల్లో కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఏమాత్రం ప్రయోజనం లేకపోయిందన్నారు. చెప్పినప్పటికీ. ప్రస్తుత ఆసుపత్రిలో పనిచేస్తున్న 24 మందికి ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. ఈ విషయాన్ని ఆసుపత్రి అధికారుల దృష్టికి తీసుకెళితే కాంట్రాక్టర్ తో మాట్లాడుకోవాలని చెబుతున్నారన్నారు. ఆసుపత్రిలో వ్యర్థాలు వేసేందుకు 5 డబ్బాలకు గాను కేవలం రెండు డబ్బాలు మాత్రమే ఉన్నాయన్నారు. తమకు ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు కనీసం రూ. 26 వేల వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, విధి నిర్వహణలో భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని, పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. దీనికి తోడు అదనంగా కార్మికులను పనిలోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు హిందూపురం పట్టణ కన్వీనర్ వీఆర్ రాము, సీనియర్ నాయకులు కల్లూరు రాజప్ప, యూనియన్ కార్యదర్శి నాగరాజు, అధ్యక్షులు గంగాధర్, కోశాధికారి అమర్ , కమిటీ సభ్యులు నరసింహప్ప, జాఫర్, ఆది, గంగాధరప్ప, హరికృష్ణ., రత్నమ్మ, అంజలి, వేణి, అంజనమ్మ, లలితమ్మ, పద్మ, కృష్ణవేణి, షాహిన తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada - 533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677